ప్రజాశక్తి

శనివారం 27 మే 2023 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా

అమరావతి అభివృద్ధి ఊసెత్తని సిఎం

భారీగా జనం-సాదాసీదా ప్రసంగం ● ఎండవేడిమికి మహిళలు విలవిల

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాజధానిలో సిఎం జగన్ తొలిసారిగా నిర్వహించిన భారీ బహిరంగ సభకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. భారీగా ప్రజలను సమీకరించిన నేపథ్యంలో సిఎం పలు కీలక అంశాలపై మాట్లాడతారని వైసిపి నేతలు,జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు భావించారు. అందుకు భిన్నంగా సిఎం ప్రసంగం మాత్రం సాదాసీదాగా జరిగింది. చంద్రబాబు కన్నా నరకాసరుడే నయం అనే విమర్శలు తప్ప రాజకీయపరమైన అంశాలను పెద్దగా ప్రస్తావించలేదు. అలాగే అమరావతి అభివృద్ధి గురించి ప్రస్తావించలేదు. రైతులకు సంబంధించిన అంశాల ఊసేలేదు. ఇళ్ల పట్టాల పంపిణీకి సంబంధించిన అంశాలు, ఇళ్ల కట్టిస్తే ఏర్పాటు చేసే మౌలిక సదుపాయాలు, మొత్తం 25 కాలనీలు ఏర్పాటు తదితర అంశాలపై ఎక్కువగా మాట్లాడారు.రాజధానిలో భూముల విలువ గజం రూ.15వేల నుంచి రూ.17 వేల వరకు ఉందని తాను ఇస్తున్న 50గజాల స్థలం రూ.7నుంచి 10లక్షల వరకు ఉంటుందని వ్యాఖ్యానించారు. అలాగే సిఎం పాల్గొనే ప్రతి సభలో ఎమ్మెల్యేలు, నియోజకవర్గం ఇన్‌ఛార్జిలు పలు సమస్యలను ప్రస్తావించడం,వాటిని పరిష్కరించేందుకు అనుమతి ఇస్తూ నిధులు కేటాయించడం ప్రతి సభలో జరుగుతుంది. కానీ వెంకటపాలెం సభలో తాడికొండ ఇన్‌ఛార్జి కత్తెర సురేష్ సమస్యలను వివరించలేదు.ఆయనకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదు.దీంతో సిఎం ఎటువంటి వరాలు ఇవ్వలేదు. మంగళగిరి ఎమ్మెల్యే మాట్లాడినా సమస్యల ప్రస్తావన లేదు. మంగళగిరికి కూడా హామీలు పొందలేకపోయారు. భారీగా ఏర్పాట్లు (మిగతా 8లో)



ఎన్‌టిఆర్ జిల్లా వాసులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న సిఎం జగన్, చిత్రంలో కలెక్టర్ డిల్లీరావు తదితరులు

నల్లబెలూన్లతో రైతుల నిరసన

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి/ తుళ్లూరు : పేదలకు ఇళ్లస్థలాల పేరుతో అమరావతిని నాశనంచేయవద్దని భూ సమీకరణలో భూములు ఇచ్చిన రైతులు కోరారు. ఆర్5 జోన్ పేరుతో ఇళ్లపట్టాల పంపిణీకి వ్యతిరేకంగా పలు గ్రామాల్లో రైతులు శుక్రవారం వెంకటపాలెంలో సిఎం సభ జరుగుతున్న సమయంలో నల్లబెలూన్లు ఎగురవేసి నిరసన తెలిపారు. నోటికి నల్లరిబ్బన్లు ధరించి (మిగతా 8లో)

తుళ్లూరులో కళ్ళకుగంతలు కట్టుకుని మహిళా రైతుల నిరసన

అపశృతి

అమరావతి నుండి తిరిగి వస్తుండగా రోడ్డు ప్రమాదం ముగ్గురికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : రాజధాని అమరావతిలో శుక్రవారం జరిగిన ఇళ్ల స్థలాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని తిరిగి ఆర్‌టిసి బస్సులో వస్తుండగా (మిగతా 8లో)

చారిత్రాత్మక ఘట్టం : కలెక్టర్ డిల్లీరావు

ప్రజాశక్తి - విజయవాడ : సీఆర్‌డీఏ పరిధిలోని అమరావతి ప్రాంతంలో ఇళ్ళపట్టాలను పంపిణీ చేయడం, తద్వారా ముఖ్యమంత్రి జగన్ పేదలకు అపూర్వమైన గౌరవం ఇవ్వడం చారిత్రాత్మకమైన సంఘటనగా నిలిచిపోతుందని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అన్నారు. సీఆర్‌డీఏ పరిధి అమరావతిలోని ఆర్ 5 జోన్లో పేదలకు మంజూరైన ఇళ్ల స్థలాల పట్టాలను శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తుళ్లూరు మండలం వెంకటపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమం (మిగతా 8లో)

ఘంటసాల మండలంలో నేలకొరిగిన విద్యుత్ స్తంభం

అకాల వర్షం...పంటలకు తీవ్ర నష్టం

దెబ్బతిన్న అరటి, పసుపు, మొక్కజొన్న ● నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు

ప్రజాశక్తి - చల్లపల్లి, ఘంటసాల : అకాల వర్షానికి కృష్ణాజిల్లాల్లో పలుచోట్ల అరటి, పసుపు, మొక్కజొన్న పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. పలుచోట్ల విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. చల్లపల్లి మండలం పాత నడకుదురుకు చెందిన పెద్దిపోయిన పూర్ణచంద్రావు నిమ్మగడ్డలో మూడెకరాలు కౌలుకు తీసుకొని అరటి పండిస్తున్నాడు. పంటకు చేతికి వచ్చే సమయంలో అకాల వర్షం రావడంతో ఆయనకు సుమారు రూ.8 లక్షల మేర నష్టం వాటిల్లింది. ఇటీవల పంటను కాపాడుకునేందుకు రూ.1.50 లక్షలతో సరుగుడు వాసాలను కొనుగోలు చేసి అరటి చెట్లకు ఆసరాగా పెట్టినట్లు రైతు వివరించారు. ఇందుకోసం ఎకరాకు రూ.50 వేలు, అరటి సాగుకు మరో రూ.50 వేలు ఖర్చయినట్లు తెలిపారు. అలాగే కల్లాల్లో ఉన్న మొక్కజొన్న పంటను కాపాడుకునేందుకు రైతులు పరదాలు కప్పినా ఫలితం లేకుండాపోయింది. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. లంక భూముల్లో పసుపు పంటా తడిసిపోయింది. నష్టపోయిన తమను ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతులు కోరుతున్నారు. ఘంటసాల మండలం మల్లాయి చిట్టూరు నుంచి పూషడం గ్రామానికి వెళ్లే రహదారిలో ఈదురుగాలులకు విద్యుత్ మెయిన్‌లైన్ చెందిన విద్యుత్ స్తంభాలు రెండు చోట్ల విరిగిపోయాయి. దీంతో శుక్రవారం మధ్యాహ్నం వరకు విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం కలిగింది. గురువారం రాత్రంతా విద్యుత్ లేకపోవడంతో గ్రామాలు అంథకారంలో ఉన్నాయి. దీంతో చిన్నపిల్లలు, వద్ధులు అనేక ఇబ్బందులు పడ్డారు. నెల రోజుల క్రితం వేసిన స్తంభం, గత ఏడాది వేసిన మరో స్తంభం విరిగిపడటంతో విద్యుత్ శాఖ సిబ్బంది తాత్కాలిక చర్యలు చేపట్టారు. విద్యుత్ మెయిన్ లైన్ స్తంభాలు చిన్నవిగా ఉండడం, కండక్టర్లు పాడైపోవడంతో విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు సిబ్బంది తీవ్రంగా శ్రమించారు.

చల్లపల్లి మండలంలో నేలవాలిన అరటి తోట

గుణదలలోని ఇఎస్ఐ ఆస్పత్రి వద్ద సిఐటియు ఆధ్వర్యాన ధర్నా చేస్తున్న దృశ్యం

ఇఎస్ఐ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మించాలి

సిఐటియు ధర్నాలో సిఐటియు నేతల డిమాండ్

గుణదల ఆస్పత్రి, డిస్పెన్సరీల్లో కనీస సౌకర్యాలకు విజ్ఞప్తి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఇఎస్ఐ పథకాన్ని బలోపేతం చేయాలని, పథకం అమలులో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరతూ సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం విజయవాడ గుణదలలోని ఇఎస్ఐ ఆస్పత్రి వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎ.వెంకటేశ్వరరావు, ఎన్‌సిహెచ్.శ్రీనివాస్, శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ ఎ.కమల, సిఐటియు నగర నాయకులు కె.దుర్గారావు, వై.సుబ్బారావు, వి.బి.రాజు, ఎన్.కోటిబాబు, ఎం.బాబూరావు, జి.కొండ, టి.ప్రభుదాస్, ఎం.డేవిడ్, ఎల్.రాజు తదితరులు పాల్గొన్నారు. వివిధ సంఘాల నుండి కార్మికులు ఈ ధర్నాకు హాజరయ్యారు. అనంతరం ఇఎస్ఐ కార్పొరేషన్ రీజనల్ డైరెక్టర్ ఎ.వేణుగోపాల్, జాయింట్ డైరెక్టర్ గాంధీ, గుణదల ఇఎస్ఐ హాస్పిటల్ సూపరింటెండెంట్ (మిగతా 6లో)

వామ్మో..రిజిస్ట్రేషనా..!

- పట్టణాల్లో ఆస్తి విలువకు రెక్కలు
- రిజిస్ట్రేషన్ ఫీజుల లక్ష్యం రూ.531.68 కోట్లు
- గతేడాదికన్నా రూ.174.7 కోట్లు పెరుగుదల
- 30 శాతం పెరగనున్న భూముల విలువ

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

పట్టణాల్లో భూముల విలువ భారీగా పెరగనుంది. ఇందుకోసం స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్‌శాఖ జిల్లా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణ, రవాణా సౌకర్యాల మెరుగుదల, వ్యాపారాల వృద్ధి, గత ఏడాది రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ల సంఖ్య తదితరాలను ప్రామాణికంగా తీసుకుని ఆస్తి విలువ పెంపునకు అధికారులు సిద్ధమవుతున్నారు. దీంతో కృష్ణాజిల్లాలో 0 నుంచి 30 శాతం వరకు భూముల విలువ పెరగనుంది. భూ క్రయ విక్రయాలు, భాగస్వాముల మధ్య ఆస్తుల పంపిణీ, రుణాలు తీసుకోవడానికి తనఖా చేసే సమయంలో మార్టిగేజ్ రిజిస్ట్రేషన్ ఫీజులు భారంగా మారనున్నాయి. పన్ను చెల్లింపులకు ఆస్తి విలువ ప్రామాణికంగా మార్చడంతో నగరాలు, పట్టణాల్లో ప్రజలపై పన్నుల భారం పెరగనుంది.

2022-23 ఆర్థిక సంవత్సరంలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్‌శాఖ ద్వారా రూ.357 కోట్ల 60 లక్షల 62 వేల రూపాయల మేర ప్రభుత్వానికి ఆదాయం సమకూరింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో 174 కోట్ల 07 లక్షల 56 వేల రూపాయలు అదనంగా ఆదాయాన్ని పెంచుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో 531 కోట్లా 68 లక్షల 18 వేల రూపాయలుగా ఈ ఏడాది లక్ష్యంగా ఉంది. ఈ మేరకు ఆస్తి మార్కెట్ విలువల రివిజన్ కమిటీ వారు భూమి విలువల పెంపునకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. జెసి చైర్‌పర్సన్‌గా, జడ్పీ సిఇఒ, మచిలీపట్నం అర్బన్ డెవలప్‌మెంట్ కమిషన్ (ముడ) విసి, నగరపాలక సంస్థ, మున్సిపల్ కమిషనర్లు, సబ్ రిజిస్ట్రార్లు కన్వీనర్‌లుగా ఉన్న ఈ కమిటీ త్వరలోనే ఈ ప్రతిపాదనలను ఆమోదించనుంది.

10 లక్షల డాక్యుమెంట్‌పై రూ.22,500 అదనపు భారం

మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని (మిగతా 6లో)

తిరువూరులో పారిశుధ్య కార్మికుల ధర్నా

ప్రజాశక్తి - తిరువూరు : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పారిశుధ్య కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో తిరువూరు. నగర పంచాయతీ కార్యాలయం ముం దు శుక్రవారం ధర్నా చేశారు. ఈసంద ర్భంగా సిఐటియు మండల కార్యదర్శి బి. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా తిరు వూరు నగర పంచాయతీ ఆధికారుల నిర్లక్ష్యానికి కార్మికులు సమస్యలతో సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్రంలో అన్ని నగర పంచాయతీలలో, మున్సిపాలిటీలలో, కార్పొరేషన్ లలో పెండింగ్ లేకుండా హెల్త్ అలవెన్స్ లు ఇస్తుంటే తిరువూ రులో ఇవ్వకుండా కార్మికులను ఇబ్బం దులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. కార్మికుల వేతనాల నుండి ఈఎస్ఐ కింద తొమ్మిది సంవత్సరాల నుండి మినహాయింపు చేసుకుంటు న్నారే కానీ వారికి ఈఎస్ఐ కార్డులు ఇవ్వలేదన్నారు. క్యాజువల్ సెలవులు జీవో నెంబర్ 39 ప్రకారం సంవత్స రానికి 15 రోజులు ఉన్నప్పటికీ తిరువూరులో ఉన్న అధికారులు వాటిని అమలు చేయడంలేదని వెంకటేశ్వర రావు పేర్కొన్నారు. వెట్టిచాకిరి చేయిం చుకుటున్న15 మంది కార్మికులకు నెలకు రూ.1500 నుండి 2000 మాత్రమే ఇస్తూ మిగిలిన సొమ్మును అధికారులు, పాలకవర్గ సభ్యులలో కొంతమంది పంచుకుంటున్నారని ఆయన ఆరోపించారు. తక్షణమే కార్మికుల సమస్యలు పరిష్కరించా లని, లేదంటే కార్మికులు నిరవధిక సమ్మెకు దిగుతారని వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు చేపలమడుగు

ధర్నా నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులు

నాగరాజు, మోదుగు సురేష్, నాయకులు రమణ, పుల్లారావు, సామ్రాజ్యం, నాగరాజు, సుందర రావు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కారు, లారీ ఢీ

- భార్య మృతి, భర్తకు తీవ్రగాయాలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : ఆగి ఉన్న లారీని కారు ఢీకొన్న ప్రమాదంలో భార్య మృతి చెందగా, భర్తకు తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని గౌరవరం 65 వ జాతీయ రహదారిపై శుక్రవారం జరిగింది. సేకరించిన సమాచారం మేరకు మంగళగిరి ఇంటిలిజెన్స్ సీఐ రాఘవేంద్ర రావు భార్యతో కలిసి హైదరా బాదు నుండి విజయవాడకు కార్‌లో వస్తుండగా గౌరవరం గ్రామ సమీపంలో రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీని కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో భార్య లక్ష్మీ శైలజ మృతి చెందింది. రాఘవేంద్రరావు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన రాఘవేంద్రరావును జగ్గయ్యపేట ప్రభుత్వ హాస్పిటల్ కు ప్రథమ శిక్ష అనంతరం మెరుగైన వైద్యం కొరకు విజయవాడ తరలించారు. పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.

ఫోన్లో మాగంటికి పలువురు పరామర్శ

ప్రజాశక్తి-కంచికచర్ల : నక్కలంపేట గ్రామానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకుడు, కంచికచర్ల మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్ మాగంటి వెంకట రామారావు (అబ్బాయి)ని విజయవాడ మాజీ ఎంపీ లగడపాటి రాజగోపాల్ ఫోన్లో పరామర్శించారు. మాగంటి అబ్బాయి రెండు రోజుల క్రితం విజయవాడ ఆసుపత్రి లో శస్త్ర చికిత్స చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఈ విషయం తెలుసుకున్న లగడపాటి శుక్రవారం మాగంటి అబ్బాయి ని ఫోన్లో పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే మైలవరం ఎమ్మెల్యే వసంత కష్ణ ప్రసాద్ శుక్రవారం మాగంటి అబ్బాయి ని ఫోన్లో పరామర్శించారు.

కొనసాగుతున్న వేసవి శిక్షణా శిబిరం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : కృష్ణాజిల్లా గ్రంధా లయ సంస్థ ఆధ్వ ర్యంలో జగ్గయ్య పేట గ్రేడ్ 1 శాఖా గ్రంధాలయంలో 19వ రోజు శు క్రవారం ఉదయం న 8గంటల నుంచి మధ్యాహ్నం 12. గంటల వరకు వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ శిబిరం నందు మొదటగా విద్యార్థులచే పుస్తక పఠనం చేయించారు. తదుపరి విద్యార్థులకు ఆంగ్లం వ్యాకరణంను ఉపాధ్యాయులు వినోద్ కుమార్ నేర్పించారు. తర్వాత విద్యార్థులకు కోలాటంలో తర్ఫీదును బి డి సి మల్లిక ఇవచ్చారు. ఈకార్యక్రమంలో గ్రంథపాలకురాలు శ్రీమతి ఆలేటి ప్రభ, గ్రంథాలయ సిబ్బంది శ్యామల, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ గ్రంథాల యంలో వేసవి శిక్షణ తరగతులు ముమ్మరంగా జరుగుతు న్నాయని నందిగామ గ్రంథాలయ అధికారి షేక్ మస్తాన్ వలీ శుక్రవారం తెలిపారు. శుక్రవారం విద్యార్థులు క్యారమ్స్, డ్రాయింగ్ పోటీలు, తొక్కుడు బిల్ల, వ్యాసరచన పోటీలు తదితర ఆటల పోటీల్లో పాల్గొన్నారు.

25 కిలోల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి వన్‌టౌన్: గంజాయి కలిగి వున్న నలుగురు యువకులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి 25 కిలోల గంజాయి స్వాధీనం చేసుకుని టూటౌన్ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన సమాచారం మేరకు విజయవాడ రూరల్ మండలం అంబాపురం పైపుల రోడ్డు దగ్గర ఈనెల 25వ తేదీ గురువారం సాయంత్రం కొత్తపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ సుబ్రహ్మణ్యం తన సిబ్బందితో తనిఖీలు నిర్వహిస్తుం డగా విద్యాధరపురం నాలుగు స్తంభాల సెంటర్‌కు చెందిన రెమల్లి కీర్తన్, వైయస్సార్ కాలనీకి చెందిన షేక్ బషీర్ లాల్ జాని, భవానీపురం సితార సెంటర్‌కు చెందిన షేక్ నాగుల్ మీరావల్లి, భవానీపురం ఆర్.టి.సి వర్క్ షాప్ రోడ్డులో నివసించే ఆల్వాల్ నవీన్ రెడ్డిలను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి 25 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. నిందితులను కోర్టులో హాజరుపర్చగా వారిని రాజమండ్రి సెంట్రల్ జైలుకు రిమాండ్‌కు తరలించినట్లు సిఐ సుబ్రహ్మణ్యం తెలిపారు.

మజ్జిగ పంపిణీ ప్రారంభం

మజ్జిగ పంపిణీ చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు మెయిన్ రోడ్డు కుసుమ హర షాప్ సెంటర్‌లో గుళ్ళపల్లి ఫౌండే షన్ ఆధ్వర్యంలో సిపిఎం నాయకులు ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీ కార్యక్ర మాన్ని ఆపార్టీ సీనియర్ సభ్యులు రెబ్బ బూసి ప్రారంభించారు. పాదచా రులు, వాహనదారులు చల్లటి మజ్జిగ సేవించి సేద తీర్చుకున్నారు. సూర్య భగవానుడు ఉగ్రరూపానికి అల్లాడు తున్న ప్రజలకు మజ్జిగ అందించి దాహా ర్తిని తీర్చుతున్న సిపిఎం నాయకులను పలువురు అభినందించారు. ఈకార్యక్ర మంలో సీపీఎం సీనియర్ నాయకుడు, గుళ్లపల్లి ఫౌండేషన్ నిర్వాహకులు గుళ్లపల్లి వెంకటరత్నం, పట్టణ కార్య దర్శి మేకల నాగేంద్ర ప్రసాద్, నాయ కులు ఎన్.సత్యనారాయణ, పి.శ్రీనివా సరావు, ఆకుల రవి, కె.వి.రత్నం, జెవివి అధ్యక్షులు కడిమి పాపారావు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణా పాలిటెక్నిక్ పరీక్షా ఫలితాల్లో భవిష్య ప్రతిభ

ప్రజాశక్తి - తిరువూరు : తెలంగాణా పాలిటెక్నిక్ ఎంట్రన్స్ పరీక్షా ఫలితాలలో తమ విద్యార్థిని జట్టి భవిష్య సత్తా చాటినట్లు తిరువూరు నాగా ర్జున ఉన్నాత పాఠశాల ప్రిన్సిపాల్ కె. నర్సింహారావు తెలిపారు. రాష్ట్ర స్థాయి ఎంపిసి విభాగంలో ర్యాంక్ 67వ స్థా నం, ఎంబైపిసి విభాగంలో ర్యాంక్ 43వ స్థానాన్ని కైవసం చేసు కుందని తెలిపా రు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ తో పాటు పాఠశాల కరస్పాండెంట్ వేమూ రి నాగేశ్వరరావు, వైస్ ప్రిన్సిపల్ ఆర్. సురేష్, నాగార్జున కళాశాల యాజమాన్యం కె. శేషగిరిరావు, డి. హనుమంతు రావు, టి.సూరిబాబు, ఉపాధ్యాయులు భవిష్యను అభినందించారు.

ప్రజా సేవతోనే పురస్కారాలకు ఎంపిక

ప్రజాశక్తి-గంపలగూడెం : కరోనాలో సైతం ప్రజలకు వాలంటీర్లు సేవ చేశారని తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణ నిధి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద వాలంటీర్లకు సేవ పురస్కారాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో ప్రతి వాలంటీర్ కు మెడల్ తో పాటు లుచ్చాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో వాలంటీర్ల కృషి అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ, జడ్పిటిసి, ఎంపీ టీసీలు, సర్పంచులు, నాయకులు అధికారులు పాల్గొన్నారు.

వాలంటీర్లను సత్కరిస్తున్న ఎంఎల్ఎ

సివిల్స్ ర్యాంకర్ సంపత్‌కు సన్మానం

ప్రజాశక్తి-నందిగామ: సివిల్స్ లో 85 వ ర్యాంకు సాధించిన నందిగామ పట్టణానికి చెందిన మన్నం సుజిత్ సంపత్ ను శుక్రవారం పలువురు ప్రముఖులు సన్మానించి సత్కరించారు. నందిగామ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, నందిగామ న్యాయవాదులు, ముస్లిం మైనార్టీ మత పెద్దలు, విద్యాసంస్థల అధినేతలు, రాజకీయ ప్రముఖులు, అధికారులు, ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులు సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చిరుమామిళ్ళ చైతన్య కుమార్, మన్నెం శ్రీరామమూర్తి, కాకతీయ అపోలో విద్యాసంస్థల అధినేత కాపా రవీంద్రనాథ్, న్యాయవాది జీవరత్నం, మియాపూర్ మురళి, యార్లగడ్డ నాని, పిల్లి జయరాజు, ఎస్వి రజ్వీ, బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.

ఇఎస్ఐ డిస్పెన్సరీని కొత్త భవనంలోకి మార్చాలని సిఐటియు ధర్నా

కొండపల్లి : కొండపల్లి ఈఎస్ఐ డిస్పెన్సరీని ప్రభుత్వం కట్టిన బిల్డింగ్‌లోకి మార్చాలని సిఐటియు ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి మహేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడుతూ కొండపల్లి ఈఎస్ఐ డిస్పెన్సరీలో కార్మికులకు అందుబాటులో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని, రెండు షిఫ్టుల్లో డాక్టర్స్, సిబ్బంది ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. మున్సిపల్ వర్కర్స్‌కి కొండపల్లి ఈఎస్ఐ డిస్పెన్సరీలో సరైన వైద్యం అందట్లేదన్నారు. దీనిపై డాక్టర్‌కి ఫిర్యాదు చేశామన్నారు.కొండపల్లి పారిశ్రామిక వాడలో అధిక సంఖ్యలో కార్మికులు ఉన్నందున రెండు షిఫ్ట్ లు ఈఎస్ఐ డిస్పెన్సరీ హాస్పిటల్ నడపాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు దేవుళ్ల రమణ, రత్నారావు, నాగేశ్వరరావు,

మానవ అక్రమ రవాణాను నిరసిస్తూ ర్యాలీ

ప్రజాశక్తి కంచికచర్ల : కంచికచర్ల పట్టణంలో ప్రజల స్వచ్ఛంద సంస్థ, డిఆర్‌డిఏ ఆధ్వర్యంలో మనుషుల అక్రమ రవాణా పై శుక్రవారం అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సదస్సులో ప్రజ్వల సంస్థ సీనియర్ కోఆర్డినేటర్ చంద్రయ్య మాట్లాడుతూ మానవ రవాణా, లైంగిక వ్యాపారానికి వ్యతిరేకంగా గత 26 సంవత్సరాలుగా పోరాటం చేస్తున్నామని తెలిపారు. ఐసిడిఎస్ ,పోలీస్, జ్యుడీషియల్ శాఖల సౌజన్యంతో ఇప్పటి వరకు సుమారు 27,000 మంది అమ్మాయిలను మహిళలను కాపాడి వారికి పురావాసం కల్పించామన్నారు. నేటి యువత ఇంటర్నెట్ మొబైల్ ద్వారా సైబర్ ట్రాఫిక్ గురవుతున్నారని వారిని గమనిస్తూ అప్రవతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.ప్రస్తుతం అన్ని జిల్లాల్లోని అంగన్వాడీ టీచర్లు జన జాగతి సంఘాలను ఏర్పాటు చేసి ప్రజల్లో చైతన్యవంతం చేస్తున్నామని తెలిపారు,అవగాహన కార్యక్రమాల్లో భాగంగా లఘు చిత్రాల ద్వారా బంద చర్చల ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు, అత్యవసర పరిస్థితుల్లో మహిళలు 181,1098,100,1930 నెంబర్ల ద్వారా సహాయం పొందాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

జగనన్న గృహాల నిర్మాణం వేగవంతం చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : జగనన్న కాలనీల్లో గహా నిర్మాణాలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అధికారులను ఆదేశించారు. శుక్రవారం మచిలీపట్నం మండలం కరగ్ర హారంలో నిర్మిస్తున్న జగనన్న కాలనీలను సందర్శించారు. తొలుత 5 వ డివిజన్లోని ఏ బ్లాక్ తదుపరి డి బ్లాక్, ఎల్ బ్లాక్ లలో నిర్మిస్తున్న గహాలను, లేఅవుట్ల రేఖా చిత్రపటాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా గహ నిర్మాణ సంస్థ అధికారి జివి సూర్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ చంద్రయ్య మాట్లాడుతూ కరగ్రహారం మొత్తం 12 బ్లాక్లులుగా విభజించడం జరిగిందని, 4318 గహాలు మంజూరయ్యాయన్నారు. అందులో ఇప్పటివరకు 733 గహాల నిర్మాణం పనులు జరుగుతున్నాయని, మిగిలినవి వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని, కొన్ని బ్లాకుల్లో మెరక పనులు జరుగుతున్నాయని, నీటి వసతి, విద్యుత్ సౌకర్యం కల్పించడం జరిగిందని జిల్లా కలెక్టర్కు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కొంతమంది గహాల లబ్ధిదారులతో ముఖాముఖి మాట్లాడారు. ఏమైనా ఇబ్బందులు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. గహ నిర్మాణ సామాగ్రి తెచ్చుకునేందుకు సరైన రహదారి లేక కొంత ఇబ్బంది పడుతున్నామని, విద్యుత్ సౌకర్యం దూరంగా ఉండటంతో కొంత ఇబ్బంది పడుతున్నామని చెప్పడంతో వెంటనే కలెక్టర్ స్పందిస్తూ వారి ఇంటి దగ్గరికి విద్యుత్ సౌకర్యం కల్పించాలని ,అంతర్గత రహదారి నిర్మించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట హౌసింగ్ పీడీ జివి సూర్యనారాయణ మున్సిపల్ కమిషనర్ చంద్రయ్య, ఆర్డీవో ఐ కిషోర్, సి పి డి సి ఎల్ శాఖ ఈఈ విద్యుత్ శాఖ భాస్కరరావు, ఇన్చార్జి శ్రీనివాస్ ఆర్డబ్ల్యుఎస్ ఇన్చార్జ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.



అగ్నిప్రమాద బాధితులకు రెడ్క్రాస్ చేయూత

ప్రజాశక్తి కోడూరు : అగ్ని ప్రమాద బాధిత కుటుంబ సభ్యులకు ఇండియన్ రెడ్ క్రాస్ కోడూరు మండల శాఖ వారు చేయూత అందించారు. కోడూరు మండల పరిధిలోని ఉల్లి పాలెం గ్రామంలో గురువారం అగ్నిప్రమాదం సంభవించి నిరాశ్రయులుగా మిగిలిన చాట్రగడ్డ రంగారావు కుటుంబ సభ్యులకు శుక్రవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కోడూరు మండల శాఖ అధికారులు చేయూత అందించారు. కష్ణాజిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారంతో గహ ఉపకరణ వస్తువులు, తార్బల్ పట్టా, కూరగాయలు, బడే కష్ణ సైకిల్ షాప్ వారి సహకారంతో 25 కేజీల బియ్యం రంగారావు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కోడూరు మండల శాఖ చైర్మన్ వేజెండ్ల శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ తోట శ్రీనివాసరావు, సభ్యులు కొండవీటి సురేష్ పాల్గొన్నారు.

నేలవాలిన అరటితోటను పరిశీలిస్తున్న దృశ్యం

రైతులకు నష్టపరిహారం అందించాలి : సిఐటియు

ప్రజాశక్తి-చల్లపల్లి : మండలంలో గురువారం కురిసిన అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులందరికీ న్యాయం చేయాలని సిఐటియు మండల కార్యదర్శి మహమ్మద్ కరీముల్లా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల పరిధిలోని నిమ్మగడ్డలో నేలకొరిగిన ఆరటి తోటలను ఆయన పరిశీలించారు. ఆరు గాలం రెక్కలు ముక్కలు చేసుకుని పండించిన పంట వర్షార్పణం కావటంతో రైతులు ఆందోళన చెందుతున్నారని ఆయన అన్నారు. రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే స్పందించి పంట నష్టపోయిన రైతు, కౌలు రైతులకు నష్ట పరిహారం అందించాలని కోరారు ప్రకతి వైపరీత్యాలకు నష్టపోయిన రైతు, కౌలు రైతులకు క్రాప్ట్ ఇన్సూరెన్స్ చేయాలని డిమాండ్ చేశారు.

అనర్హులుగా ప్రకటించడం దారుణం : టిడిపి

ప్రజాశక్తి-గుడివాడ : కేంద్ర ప్రభుత్వం సూచించిన నియమనిబంధనల ప్రకారం తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 8912 టిడ్కో గహాలను లబ్ధిదారులకు కేటాయింపు చేయడం జరిగిందని, వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత వాటిలో 1600 మందిని అనర్హులుగా ప్రకటించడం దారుణమని రావి వెంకటేశ్వరరావు మండిపడ్డారు. శుక్రవారం స్థానిక టిడిపి నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1600మంది వద్ద రాతపూర్వకంగా సంతకాలు తీసుకునే ప్రయత్నం చేస్తున్నారని, ఎవరు సంతకాలు పెట్టద్దని, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నష్టపోయిన ప్రతి ఒక్కరికి ఇల్లు ఇచ్చే బాధ్యత తీసుకుంటామని హామీ ఇచ్చారు. 8912 టిడ్కో గహాల లబ్ధిదారుల బ్యాంకు రుణాలు సైతం తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక చెల్లిస్తామని హామీ ఇచ్చారు. పేదలందరికీ ఉచితంగా ఇల్లు ఇస్తామన్న జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు మోసం చేసి డబ్బులు వసూలు చేస్తున్నాడని ఎద్దేవా చేశారు. ఒక్క రూపాయికి రిజిస్ట్రేషన్ చేసి ఇల్లు ఇస్తామని ఇప్పుడు బ్యాంకు రుణాల మీద ప్రజలపై లక్షల రూపాయల భారం వేస్తున్నారని విమర్శించారు. పట్టణ అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ, కాకరాల సురేష్, శొంఠి రామకృష్ణ, రామధేను వేణుబాబు, పెద్దు వీరభద్రరావు, ఆర్నేపల్లి పాండు, మజ్జాడ నాగరాజు పాల్గొన్నారు.

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రావి

మహానాడును జయప్రదం చేయండి : టిడిపి

ప్రజాశక్తి-గుడివాడ : రాజమహేంద్రవరంలో ఈ నెల 27, 28 తేదీల్లో జరిగే తెలుగుదేశం పార్టీ మహానాడును జయప్రదం చేయలని వెనిగండ్ల ఫౌండేషన్ అధినేత, టీడీపీ నాయకులు వెనిగండ్ల రాము కోరారు. శుక్రవారం స్థానిక బైపాస్ రోడ్డులోని ఆయన వ్యక్తిగత కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మహానాడు-2023లో భాగంగా 27న పార్టీలోని బూత్ స్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు అన్ని విభాగాలతో సదస్సులను నిర్వహిస్తారన్నారు. పార్టీ బలోపేతం, మహానాడులో ప్రకటించాల్సిన తీర్మానాలపై చర్చిస్తారన్నారు. 28వ తేదీన దేశ, విదేశాల నుండి వచ్చే దాదాపు 15 లక్షల మందితో బహిరంగ సభ జరుగుతుందన్నారు. 2024 ఎన్నికలే లక్ష్యంగా టీడీపీ ఎన్నికల మేనిఫెస్టో ఉంటుందని, ప్రకటించే అవకాశాలున్నా యన్నారు. ప్రజలందరికీ చేరువయ్యే పథకాలతో మేనిఫెస్టోను రూపొందించే దిశగా చంద్రబాబు కసరత్తు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఆర్థిక అసమానతలు లేకుండా, ఆదాయాన్ని అందరికీ పంచే విధంగా పథకాలకు రూపకల్పన జరుగుతుందన్నారు. రాజమహేంద్రవరంలో జరిగే టీడీపీ మహానాడు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని వెనిగండ్ల రాము అన్నారు.

సుధీర్ టింబర్ డిపో యజమాని లింగమూర్తి సతీమణి మృతి

ప్రజాశక్తి- తోట్లవల్లూరు : సుధీర్ టింబర్ డిపో అధినేత, రాష్ట్ర ఉత్తమ పారిశ్రామికవేత్త అవార్డు గ్రహీత నూకల లింగమూర్తి సతీమణి నూకల వెంకటసుబ్బమ్మ (79)శుక్రవారం మృతి చెందారు. మండలంలోని యాకమూరు గ్రామానికి చెందిన నూకల లింగమూర్తి ధర్మ పత్ని మృతి చెందిన వార్త తెలుసుకున్న ప్రముఖ రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు రాష్ట్రం నలుమూలల నుంచి యాకమూరు గ్రామానికి వచ్చారు. నూకల లింగమూర్తి, సాంబశివరావు కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపి వెంకటసుబ్బమ్మకు నివాళులర్పించారు.

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-గుడివాడ : గానుగుల నాంచారయ్య గానుగుల కష్ణవేణి దంపతుల జ్ఞాపకార్థం ఆయన మనవడు గానుగుల రాజా, కుమారుడు కిషోర్ బాబు ఆధ్వర్యంలో స్థానిక శ్రీరాంపురం బాల కనకదుర్గాదేవి ఆలయం వద్ద ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం మాజీ అధ్యక్షులు యలమర్తి కోటేశ్వరరావు, బిసి సంఘ పట్టణ ఉపాధ్యక్షురాలు మచ్చ పద్మ, తదితరులు పాల్గొన్నారు.

సేవకు మారుపేరు 'మండలి' కుటుంబం

ప్రజాశక్తి-అవనిగడ్డ : దివిసీమలో మండలి కుటుంబం సేవకు పర్యాయపదం అని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి కొనకళ్ళ జగన్నాధ రావు(బు ల్లయ్య) ప్రశంసించారు. మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ 68వ జన్మదిన వేడుకలను శుక్రవారం గాంధీ క్షేత్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జగన్నాధ రావు మాట్లాడుతూ కీర్తిశేషులు మండలి వెంకటకష్ణారావు నుండి నేటి బుద్ధ ప్రసాద్ వరకు ఆ కుటుంబంతో తమ కుటుంబానికి సన్నిహిత సంబంధం ఉందని, రాజకీయాలను సేవా కార్యక్రమంగా మార్చుకొని పనిచేసిన మండలి కుటుంబం ప్రజలకు కష్టం వస్తే వారు ముందు పెట్టిన నిలబడే వారిని ఈనాడు దివిసీమలోనే కాక మచిలీపట్నంలో కష్ణ యూనివర్సిటీ ఏర్పాటు కావడానికి వారి కషి కారణమన్నారు. అభివృద్ధి ధ్యేయంగా రాజకీయాలు చేస్తున్న బుద్ధ ప్రసాద్ తెలుగు భాష అభ్యున్నతికి ఆయన చేస్తున్న కృషి ఎనలేనిదన్నారు. ఈ సందర్భంగా తొలుత బుద్ధ ప్రసాద్ దంపతులు చేత భారీ కేకును కట్ చేయించి నియోజకవర్గ ప్రజలందరి తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో ఆవనిగడ్డ నియోజకవర్గం నుండి ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు విద్యానికేతన్ విద్యాసంస్థల అధినేత పి లంకమ్మ ప్రసాద్ విజయ్ కృష్ణ గ్యాస్ ఎంటర్ప్రైజెస్ ద్వారా సన్మానం నిర్వహించి నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కీర్తిశేషులు మండలి వెంకటకష్ణారావు ఆయన సతీమణి కీర్తిశేషులు ప్రభావతి దేవి విగ్రహాలకు చిత్రపటాలకు పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం మాజీ మున్సిపల్ చైర్మన్ బాబా ప్రసాద్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మండలి వెంకట్రాం దంపతులు, మచిలీపట్నం పార్లమెంటు నియోజకవర్గం తెలుగు మహిళా అధ్యక్షురాలు తలసిల స్వర్ణలత, అవనిగడ్డ మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు, బుద్ధ ప్రసాద్ సోదరుడు మండలి సత్య ప్రసాద్ తో పాటు నియోజకవర్గ నలుమూలల నుండి విచ్చేసిన నాయకులు బుద్ధ ప్రసాద్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. **ప్రజాశక్తి-చల్లపల్లి :** మాజీ ఉపసభాపతి డా.మండలి బుద్ధప్రసాద్ పుట్టినరోజు వేడుకలు చల్లపల్లిలో ఘనంగా నిర్వహించారు. స్థానిక సీయోను వద్ధాశ్రమంలో వద్ధులకు, పంచాయతీ పారిశుద్ధ కార్మికులకు ఆహార పొట్లాలు, స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు రొట్టెలు ఎంపీపీ కోటా విజయ రాధిక గ్రామ సర్పంచ్ పైడిపాలకష్ణకుమారి పంపిణీ చేశారు శుక్రవారం నిర్వహించిన సేవా కార్యక్రమాలకు ప్రముఖ న్యాయవాది తుటారం ప్రసాద్, టిడిపి నాయకులు రావి చిట్టిబాబు మాజీ వార్డ్ సభ్యుడు రావి రాజేశ్వరరా వు సహకారం అందించారుఈ కార్యక్రమంలో టీడీపీ నేత రావి చిట్టి, షేక్ సిలార్, బెల్లంకొండ అర్జునరావు, రాయవరపు నాంచారయ్య పాల్గొన్నారు. **ప్రజాశక్తి ఘంటసాల :** ఘంటసాల మండలం శ్రీకాకుళం గ్రామంలో రాష్ట్ర తెలుగు యువత నాయకులు, శ్రీకాకుళం ఎంపీటీసీ సభ్యులు తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్న), గ్రామ పార్టీ అధ్యక్షులు దాసం రామకష్ణ ఆధ్వర్యంలో బుద్ధప్రసాద్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి 15 మంది అంగన్వాడీ నిరుపేద పిల్లలకు బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తాడికొండ చిన్న మాట్లాడుతూ రాజకీయాల్లో విలక్షణ వ్యక్తిత్వం, దివిసీమ ఖ్యాతిని దశదిశలా చాటేందుకు తపించే నిత్య తపస్వి, గాంధేయవాది ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకున్న నాయకులు మండలి బుద్ధప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

అవనిగడ్డలో...

చల్లపల్లిలో...

ఇళ్ల నిర్మాణాన్ని త్వరగా చేపట్టండి

ప్రజాశక్తి-గుడివాడ : జగనన్న కాలనీలో స్థలాలు పొందిన లబ్ధిదారులకు ఇంటి నిర్మాణానికి కావలసిన మెటీరియల్ అందుబాటులో ఉన్న నేపథ్యంలో త్వరగా ఇంటి నిర్మాణాలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ సూచించారు. శుక్రవారం స్థానిక పురపాలక సంఘం కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సెంటు భూమితో పాటు ప్రభుత్వం తరఫునుండి రూ.1.80లక్షల ఆర్థిక సహాయాన్ని అందుతుందన్నారు. అతి తక్కువ ధరకే ఇసుక, సిమెంట్, ఐరన్ అందించడం జరుగుతుందన్నారు. ఇళ్ళ నిర్మాణానికి అనుకూలమైన ఈ వేసవికాలం పూర్తయ్యేలోపు ప్రతి ఒక్కరు ఇంటి నిర్మాణాలు చేపట్టాలని మున్సిపల్ కమీషనర్ మురళీకృష్ణ సూచించారు.

మైలవరం ఎంఇఒ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న సిఆర్‌పిలు

సర్వ శిక్షాభియాన్ ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి-మైలవరం: రాష్ట్ర సర్వ శిక్షాభియాన్ జెఎసి పిలుపు మేరకు స్థానిక యం.ఇ.ఒ కార్యాలయం వద్ద సర్వశిక్షాభియాన్ ఉద్యోగులు శుక్రవారం నిరసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా జెఎసి కన్వీనర్, సి.ఆర్.పిల జిల్లా అధ్యక్షులు బుద్దారపు గోపాలరావు మాట్లాడుతూ సిఆర్‌పిలు నాడు-నేడు కార్యక్రమాలతో పాటు అనేక సేవలు అందిస్తున్నారని ప్రతి స్కూల్ పాయింట్ వద్దకు పుస్తకాలు, స్కూల్ బ్యాగులు ఇతరత్రా మెటీరియల్స్‌ను చేరవేయాలని ఆదేశాలు జారీచేయడం వలన పనిభారం పెరుగుతుందన్నారు. పాఠశాల సంబంధించి అడ్మినిస్ట్రేటివ్ పనులు మాత్రమే నిర్వర్తించేలా చేయాలన్నారు. పాఠశాల విద్యార్థుల సమాచారాన్ని అందించే సి.ఆర్.పిలను అదే పాఠశాల స్టాక్ పాయింటు వద్ద హమాలీ కూలీలుగా పని చేయిస్తుండడం దారుణమన్నారు, ఈ కార్యక్రమానికి మైలవరం సి.ఐ.టి.యు కార్యదర్శి సి.హెచ్ సుధాకర్ మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయి రమేష్, తిరుపతిరావు, ఉషారాణి, సరిత తదితరులు పాల్గొన్నారు. **విస్సన్నపేట :** విస్సన్నపేట మండలం విద్యాశాఖ అధికారి కార్యాలయం ముందు సమగ్ర శిక్ష ఉద్యోగులు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి సిఐటియు మండలం నాయకులు నాగరాజు మద్దతు తెలియజేశారు.

ఎంజి రోడ్లో లైటింగ్ ఖర్చుకు స్థాయీ సంఘం ఆమోదం

ప్రజాశక్తి-విజయవాడ: బందర్ రోడ్డు వెంబడి డెకరేటివ్ లైటింగ్ ఏర్పాటు చేయడానికి అయ్యే రూ.49.91 లక్షల అంచనా వ్యయం మొత్తాన్ని జనరల్ ఫండ్ నుంచి వెచ్చించడానికి స్థాయి సంఘం అనుమతినిస్తూ తీర్మానించింది. నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి అధ్యక్షతన శుక్రవారం స్థాయి సంఘం సమావేశం జరిగింది. అజెండాలోని 5, 14, 15 అంశాలకు సంబంధించి ర్యాటిఫై చేయగా, 18 అంశం రికార్డు చేసి, మిగిలిన అంశాలను మొత్తాన్ని చర్చకు తావివ్వకుండానే ఆమోదిం చేసుకున్నట్లు సమాచారం. సర్కిల్-3 పరిధిలోని వెటర్నరీ హాస్పిటల్ జంక్షన్ నుంచి మురళీపార్చ్యూన్ పార్కు వరకు సెంట్రల్ డివైడర్ పోల్స్‌కు డెకరేట్ లైటింగ్ ఏర్పాటు చేయడానికి అవుతున్న రూ.49.91 లక్షల అంచనా వ్యయాన్ని, అలాగే బందర్ రోడ్డు వెంబడి పోలీసు కంట్రోల్ రూమ్ జంక్షన్ నుంచి కాకాని భవన్ వరకు సెంట్రల్ డివైడర్ పోల్స్‌కు డెకరేటివ్ లైటింగ్ ఏర్పాటుకు అయ్యే రూ.49.80 లక్షల అంచనా వ్యయాన్ని జనరల్ ఫండ్ నుంచి ఖర్చు చేసే విధంగా తీర్మానించారు. కృష్ణలంక 15వ వార్డులోని అసెస్మెంట్ నెంబర్ 1073118944 ఆస్తి మసీద్ ఇ దరూస్ సలామ్ ముస్లిం ప్రార్థనా మందిరంగా వినియోగిస్తున్నందున వచ్చే ఏడాది మార్చి 31 వరకు చెల్లించాల్సిన రూ.11,424 ఆస్తి పన్ను హెచ్ఎంసి యాక్ట్‌లోని సెక్షన్ 281 ప్రకారం రద్దు చేశారు. సర్కిల్-2 ఇంజినీరింగ్ విభాగంలోని 2022-23 ఆర్థిక సంవత్సరంలో నామినేషన్ పద్ధతిపై ఆమోదం పొంది పూర్తి చేయడానికి అత్యవసరమైన 311 పనులకు సంబంధించి ర్యాటిఫికేషన్ చేస్తూ సమావేశం నిర్ణయించింది. అలాగే వర్క్ డివిజన్-2 ఇంజినీరింగ్ విభాగంలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఈ ఏడాది మే 12 వరకు అనుమతి పొందిన నామినేషన్ పద్ధతిపై ఆమోదం పొంది పూర్తి చేయడానికి అత్యవసరమైన 53 పనులకు సంబంధించి ర్యాటిఫికేషన్ చేస్తూ స్థాయి సంఘం తీర్మానించింది. అన్సారీ పార్కు పార్కింగ్ ఫీజు వసూలు చేసుకునేందుకు లీజు కాలాన్ని ఏడాది పొడిగిస్తూ తీర్మానించారు. కెటి రోడ్డు, గణపతిరావు రోడ్డులో ఎల్ఇడి వీధి దీపాలకు అవుతున్న రూ.49.64 లక్షల అంచనా వ్యయాన్ని జనరల్ ఫండ్ నుంచి వెచ్చించనున్నారు. ఈ సమావేశంలో సభ్యులు వియ్యపు అమరనాథ్, యరడ్ల ఆంజనేయరెడ్డి, కుక్కల అనిత, ఉమ్మడి రమాదేవి, చీఫ్ ఇంజినీర్ (సిఇ) ఎం ప్రభాకరరావు, ఎసి ప్రాజెక్ట్సు కెవి సత్యవతి, ప్రజారోగ్య విభాగం ముఖ్యఅధికారి డాక్టర్ పి రత్నావళి, సెక్రటరీ కె వసంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయపురంలో తాగునీటి కష్టాలు

ప్రజాశక్తి-తిరువూరు: మండలంలోని ఆంజనేయపురం గ్రామంలో ప్రజలు దాహంతో అల్లాడుతున్నారు. మరిముఖ్యంగా కేంద్ర ప్రభుత్వ పథకమైన జల జీవన్ మిషన్ స్కిమ్ కింద ఇటీవల పైపులైన్ వేసిన తరువాత తాగునీటి ఎద్దడి నెల కొనటం విశేషం. పంచాయతీ పరిధిలో ఎస్టీ, బిసిలు నివాసం ఉండే గ్రామంలో కొత్తగా వేసిన మంచినీటి పైపులైన్ల నుండి కులాయిలకు చుక్కనీరు కూడా రావటం లేదని పేదలైన జంగం నరసింహారావు, వెంకయ్య తదితరులు తెలిపారు. పాత పైపులైన్లు ఉన్నప్పుడే మంచినీళ్లు పుష్కలంగా వచ్చేవని, మేము పనులకు వెళ్లి వచ్చే సరికి నీళ్ల కోసం ఇబ్బందులే ఉండేవికా దన్నారు. ఇప్పుడు నల్లటి పెద్ద పైపులేసి, వాటి నుండి ఇంటి లోపలి మంచి నీటికుళా యి కాకుండా సన్నటి పైపు తగిలించా రని, దానినుండి చుక్కనీరు రావడం లేదని ఎస్టీలు, రెండు బిందెల నీళ్లకూడా రావడంలేదని బిసి మహిళలు ఆవేదన వ్యక్తంచేశారు. దీనితో తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నా మన్నారు. జల జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి కుళాయి నిర్మించాల్సి ఉండ గా అక్కడక్కడా అరకొరగ కుళాయిలు బిగించి ఎక్కువ మంది ఇళ్లకు సన్నటి పైపు వేసి వెళ్లా రని ప్రజలు ఆరోపించా రు. అసలే సూర్యుడు భగ్గుమని మాపై తన ప్రతాపాన్ని కక్కుతున్న సమయంలో

పనులకెళ్లి వచ్చి ఇంటికొచ్చే సరికి తాగేందుకు గుక్కెడు మంచినీళ్లు దొరకటం లేదని ఎస్టీ, బిసిలు ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి తాగునీటి ఎద్దడిని నివారించి మంచినీళ్లు సరఫరా చేయించి తమను ఆదుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

మహానాడును విజయవంతం చేయాలి

మహానాడు బ్రోచర్లను చూపుతున్న పశ్చిమ టిడిపి నాయకులు

ప్రజాశక్తి-వన్‌టౌన్: రాజమహేంద్రవరంలో జరగనున్న మహానాడు విజయవంతం చేయాలని టీమ్ టిడిపి విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నాయకులు తీర్మానించారు. శుక్రవారం జరిగిన సమావేశంలో టిడిపి నాయకులు ఎంఎస్. బేగ్, సారిపల్లి వెంకట రాధాకష్ణ మాట్లాడుతూ రాజమహేంద్రవరంలో అంగరంగ వైభవంగా ఈ నెల 27, 28 తేదీలలో జరగనున్న ప్రతినిధుల సమావేశానికి పార్టీ ఆహ్వానం అందుకున్న ప్రతి ఒక్కరూ తప్పని సరిగా హాజరు కావాలని, 28 తేదీన జరగనున్న బహిరంగ సభకు ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుడు తప్పని సరిగా హాజరై మనందరి పండుగ మహానాడు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పెందుర్తి శ్రీనివాస్, రాష్ట్ర వాణిజ్య విభాగం నాయకులు ధనేకుల వెంకట సుబ్బారావు,డివిజన్ పార్టీ అధ్యక్షులు ఆళ్ళ నాగ మోహనరావు, కుప్పుల గంగాధర రెడ్డి, రావూరి సత్యనారాయణ,భోగవల్లి నాగబాబు,దూది బ్రహ్మయ్య యాదవ్, నాయకులు నమ్మి భాను ప్రకాష్, యర్రా రామారావు, నందం భవాని ప్రసాద్, కాళ్ళ ఈశ్వర్, ఇర్వాని హనుమంతరావు, గంటా రాజు, షేక్ అజీజ్, తమ్మిశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పశ్చిమలో 34 వేల ప్రజా సమస్యలు : బేగ్

పశ్చిమ నియోజకవర్గంలో 165 రోజుల పాటు టిడిపి చేపట్టిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో 44,112 కుటుంబాలను ప్రత్యక్షంగా కలిసి 34 వేల సమస్యలు తెలుసుకున్నట్లు టిడిపి మైనార్టీ నాయకులు ఎంఎస్. బేగ్ చెప్పారు. సమస్యలను, 12 అంశాల మీద చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణ పత్రాలను శుక్రవారం జిల్లా కార్యాలయానికి తరలించారు. ఈ సందర్భంగా బేగ్ మాట్లాడుతూ తాము సేకరించిన ప్రతి సమస్య పరిష్కారానికి క్షేత్రస్థాయిలో పని చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పెందుర్తి శ్రీనివాస్, నాయకులు సారిపల్లి వెంకట రాధాకష్ణ, టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యనిర్వహక కార్యదర్శి ధనేకుల వెంకట సుబ్బారావు, మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య, క్లస్టర్ ఇంఛార్జి నందం భవాని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

క్షతగాత్రులకు చెక్కు అందజేత

ప్రజాశక్తి-విజయవాడ

రామవరప్పాడు రింగ్ వద్ద రోడ్డు ప్రమాదంలోని క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలందించాలని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు, ఎమ్మెల్యే మల్లాది విష్ణువర్ధన్ డాక్టర్లను ఆదేశించారు. నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను శుక్రవారం వారు పరామర్శించారు. కె. మీనా కుమారి, ఎన్ రాకేష్, దివ్యలకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల చెక్కును, స్వల్ప గాయాలైన 15 మందికి ఒక్కొక్కరికి 25 వేల రూపాయల చెక్కులను అందజేశారు.

విజయవాడలోనే ఇళ్ల పట్టాలివ్వాలి : పోతిన

ప్రజాశక్తి-వన్‌టౌన్

విజయవాడ నగరంలోని పేద సామాన్య ప్రజల మధ్య సీఎం జగన్ చిచ్చు పెడుతున్నారని జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ శుక్రవారం తన కార్యాలయం నుంచి విడుదల చేసిన ప్రకటనలో విమర్శించారు. విజయవాడ నగరంలోని పేద ప్రజలందరికీ విజయవాడ నగరంలోనే ఇళ్ల పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ప్రజాశక్తి-భవానీపురం

భవానీపురం పరిధిలోని 11 కె.వి. హైవె ఫీడర్ లైన్ల మరమత్తులలో భాగంగా క్రింద తెలియపరచిన ప్రాంతాలలో 27వ తేదీ శనివారం ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు భవానీపురంలోని ఆశ్రమం రోడ్, బేతపూడి అరుణకుమారి రోడ్, బాజిబాబా మందిరం రోడ్, సభాపతి రోడ్‌లలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడును. కావున వినియోగదారులు గమనించి సహకరించాలని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ విజయవాడ టౌన్ బి.వి.సుధాకర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు

ప్రజాశక్తి-మైలవరం

స్థానిక శాఖా గ్రంధాయలంలో వేసవి విజ్ఞాన శిభిరంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు శుక్రవారం ఆశపోతు అవ్వ కథలు పుస్తకాలు చదివించి, చెప్పించారు. అనంతరం ఎల్.వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ విజన్ టెక్నీషియన్ ఎస్.శ్యామ్ సుందర్‌రావు విద్యార్థులకు ఉచిత వైద్య కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి జబ్బుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది సయ్యద్ అహ్మద్, రాంబాబు పాల్గొన్నారు.

మంత్రి పెద్దిరెడ్డికి అభినందనలు

ప్రజాశక్తి-వన్‌టౌన్: ప్రజలకు నిరంతర విద్యుత్‌ను సరఫరాచేస్తున్న తీరు అభినందనీయమని రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి వైసీపీ రాష్ట్ర నాయకులు ఆకుల శ్రీనివాసకుమార్ అభినందనలు తెలియచేసారు. శుక్రవారం గన్నవరం విమానాశ్రయంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిసిన ఆకుల శ్రీనివాస్ ఈ మేరకు ఒక వినతిపత్రం మంత్రికి అందచేశారు. గత తెలుగుదేశం ప్రభుత్వహయాంలో నిత్యం కరెంటు కోతలతో ప్రజలకు ఇబ్బందులు పడేవారన్నారు. పరిశ్రమలకు పవర్ హాలిడేలు, రైతన్నలకు విద్యుత్ కోతలు టిడిపి పాలనలో చేదు అనుభవాలని పేర్కొన్నారు. కాగా నేడు వైసీపీ పాలనలో ప్రజలకు ఎటువంటి కరెంటు కష్టాలు లేవని దానిలో

పేర్కొన్నారు. మంత్రిని కలసిన వారిలో కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషు, కార్పొరేటర్ బి.జానారెడ్డి, నాయకులు పొదిలి చంటిబాబు, సలీం ఫర్వేజ్,అల్లం పూర్ణచంద్రరావు, పెద్దిరెడ్డి శివారెడ్డి, యరజర్ల మురళి, మేళం చిన్నా , వేదాంతం చైతన్య తదితరులు ఉన్నారు.

దుర్గమ్మ దర్శనానికి తరలివచ్చిన యాత్రికులు

హైకోర్టు న్యాయమూర్తికి చిత్రపటం అందజేస్తున్న ఆలయ చైర్మన్

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దేవస్థానానికి శుక్రవారం యాత్రికులు తరలివచ్చారు. యాత్రికులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ ఇఓ భ్రమరాంబ, చైర్మన్ కర్నాటి రాంబాబు, పాలకవర్గం అన్ని ఏర్పాట్లు చేశారు. దాత గార్లపాటి సూరిబాబు సహకారంతో ఆలయ ట్రస్ట్ బోర్డు కార్యాలయం వద్ద మజ్జిగ పంపిణీ చేశారు. దుర్గమ్మను దర్శించుకునేందుకు శుక్రవారం హైకోర్టు న్యాయమూర్తి రామకష్ణ ప్రసాద్, రాష్ట్ర దేవాదాయ కమిషనర్ మరియు సెక్రటరీ ఎస్.సత్యనారాయణ ఆలయానికి వచ్చారు. వారికి ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. ఇంద్రకీలాద్రిపై ధర్మపథంలో భాగంగా శుక్రవారం నిర్వహించిన కళా ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. ధర్మపథం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా దుర్గగుడి మహామండపం ఆరవ అంతస్తులో గల వేదికపై నటరాజ నృత్య కళా నికేతన్ కె. స్వాతి వాహినీ కళా బృందం పలు భక్తి గీతాలకు చేసిన కూచిపూడి నృత్యాలు అలరించాయి. వినాయక కౌతం, బ్రహ్మాంజలి, మహిషాసుర మర్ధని, శంకర శశిధర, మూషిక వాహన, చూడరండమ్మ, రామయణ శబ్దము, భారత విధిముగ, అగజానన పద్మార్కం, కృష్ణశబ్ధం. వంటి భక్తిగీతాలకు చేసిన నృత్య ప్రదర్శనలు అలరించాయి.

ఉపాధి చట్టం పరిరక్షణకు తరలిరండి

ప్రజాశక్తి-యంత్రాంగం

ఉపాధి కూలీల డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 29న కృష్ణాజిల్లా మచిలీపట్నంలోని కలెక్టరేట్ ఎదుట జరిగే సామూహిక రాయభార కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఉంగుటూరు, గన్నవరం, ఘంటసాల, మోపిదేవి, మచిలీపట్నం రూరల్, గుడివాడ, కంకిపాడు మండలాల్లో ఆయా సంఘాల నాయకులు పర్యటించారు. కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

కూలీల సమస్యలను పరిష్కరించాలి

ఉంగుటూరు : ఈనెల 29న మచిలీపట్నంలోని కలెక్టర్ కార్యాలయం వద్ద ఉపాధి హామీ కూలీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జరపతలపెట్టిన సామాజిక రాయభారం కార్యక్రమంలో ఉపాధి కూలీలు పెద్దఎత్తున పాల్గొనాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి అజ్మీర వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఉంగుటూరు మండలంలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలను శుక్రవారం ఆయన కలిసి మాట్లాడారు. ఉపాధి కూలీలకు రెండు పూటలా మస్టర్ విధానాన్ని రద్దు చేయాలనీ, జాబు కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి 100 నుండి 200 రోజులు పని దినాలు కల్పించాలనీ, రోజువారీ వేతనం రూ.600 ఇవ్వాలనీ, పాత పద్ధతి ద్వారా మస్టర్ విధానం కొనసాగించాలనీ, పొలుగు, పార, మంచి నీళ్లకు డబ్బులు ఇవ్వాలని డిమాండ్‌చేశారు.

కూలీలకు కరపత్రాలు పంపిణీ

ఘంటసాల : ఘంటసాల మండలం దాలిపర్రు గ్రామంలో ఉపాధి హామీ పనిప్రదేశాన్ని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వాకా రామచంద్ర రావు సందర్శించారు. కూలీలతో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న కష్టనష్టాల గురించి అడిగి తెలుసుకున్నారు. కేంద్రప్రభుత్వం గ్రామాల్లోని పెత్తందారులతో కలిసి ఉపాధి హామీ పథకాన్ని నీరు గార్చటానికి ప్రయత్నిస్తోందని విమర్శించారు. 29న ఉదయం 10 గంటలకు బందరు కలెక్టర్ ఆఫీస్ వద్ద జరిగే సమావేశానికి అందరూ రావాలని కోరారు. ఈమేరకు కూలీలకు కరపత్రాలను పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో గద్దేటి శేఖర్, కూనపరెడ్డి ధనలక్ష్మి, దాసరి నాగరాజు, తుమ్మ ప్రసాద్, వంశీ, మార్గాని వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

నిధుల కేటాయింపు తగ్గించటం దుర్మార్గం : మాదల

మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం మండలం రుద్రవరం గ్రామంలో ఉపాధి హామీ పథకం పనులను సీ ఐ టీ యూ ఆధ్వర్యంలో శుక్రవారం నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా సిఐటియు కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి మాదాల వెంకటేశ్వరరావు కూలీలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చే విధంగా వ్యవహరిస్తోందన్నారు. గత సంవత్సరం రూ.90 వేల కోట్లు కేటాయించగా, ఈ ఏడాది రూ.60 వేల కోట్లుకు కుదించటమే దీనికి నిదర్శనమని విమర్శించారు. గతంలో ఇచ్చిన టెంట్లు, మజ్జిగ, మంచినీరు తీసివేయడం ఇందుకు తార్కాణమన్నారు. ఆన్లైన్లో మచ్చర్లు వేయడం, వేతన పంపిణీలో జాప్యం చేయటం, వంద రోజులు పని కల్పించకపోవడం కేంద్ర ప్రభుత్వ దుశ్చర్యకు నిదర్శనమని విమర్శించారు. ఉపాధి హామీ కూలీల డిమాండ్ల సాధన కోసం ఈనెల 29న జరిగే సామూహిక రాయభారాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రుద్రవరం సచివాలయం వద్ద కరపత్రాలు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో సీ ఐ టి యూ జిల్లా కోశాధికారి బూరా సుబ్రహ్మణ్యం, మండల కార్యదర్శి సి హెచ్ జయరావు తదితరులు పాల్గొన్నారు.

ఆందోళనను జయప్రదం చేద్దాం

మోపిదేవి: ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 29వ తేదీన చేపట్టిన చలో కలెక్టరేట్ జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బండి అదిశేషు కోరారు. ఈమేరకు మోపిదేవి మండలం ఉత్తర చిరువోలులంక గ్రామములో ఉపాధి కూలీలను కలుసుకుని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో దోనె సహదేవుడు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రం కుట్ర

గుడివాడ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఆర్‌సిపి రెడ్డి మండిపడ్డారు. శుక్రవారం స్థానిక సుందరయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధి హామీ పథకం పనులు 365 రోజులు ఉండేలా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పనులను కల్పించాలన్నారు. కూలీలకు చెల్లించే వేతనం సైతం పెంచాలని డిమాండ్ చేశారు. కరోనా తరువాత ఉపాధి హామీ పనుల కోసం కూలీలు వలసలు పోవాల్సిన దుస్థితి నెలకొందన్నారు. ఈ తరుణంలో కేంద్రం పని దినాలు పెంచాల్సిందిపోయి తగ్గించటానికి ప్రయత్నిస్తుండటం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యుడు పి.ప్రభుదాస్, ఐద్వా కార్యదర్శి పి.రజిని, సిఐటియు నాయకులు హఫీజా, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రాజు తదితరులు పాల్గొన్నారు.

సామూహిక రాయభారాన్ని జయప్రదం చేయాలి

కంకిపాడు : ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందనీ, దానికోసం ఈనెల 29న మచిలీపట్నం కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే సామూహిక రాయబారం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎపి కౌలు రైతు సంఘం కృష్ణాజిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు కోరారు. కంకిపాడు మండలం మద్దూరు గ్రామంలో ఉపాధి హామీ కూలీలనుద్దేశించి ఆయన మాట్లాడారు. ఉపాధి హామీ పథకానికి నిధులు కుదించి, ఇస్తున్న సౌకర్యాలను కూడా తగ్గించి దీనికి తూట్లు పొడుస్తోందన్నారు. గతంలో వేసవి అలవెన్స్, మంచినీళ్లు, మజ్జిగ ఇచ్చేవారని పని ప్రదేశంలో మెడికల్ కిట్లు కూడా ఉండేదని, ప్రస్తుతం వీటన్నింటినీ తొలగించేశారన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు పీతా నాగేశ్వరరావు, ఒడుగు కోటేశ్వరరావు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలు కల్పించాలి

పామర్రు: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం అమలుకు నిధులను పెంచాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకురాలు వంకాయలపాటి శివ నాగరాణి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పామర్రు మండలంలోని కురుమద్దాలి,జమీ గొల్వేపల్లి గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను శుక్రవారం పరిశీలించారు. పనిచేస్తున్న కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శివనాగరాణి మాట్లాడుతూ గతంలో మాదిరిగా పని ప్రదేశాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం తాజాగా టెంటు, మజ్జిగ,త్రాగునీరు, ఫస్ట్ ఎయిడ్ కిట్టు, ప్రమాద బీమా వంటి సౌకర్యాలను నిలిపేయటంతో కూలీలు నానా ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. రెండు పూటలా పని చేయాలని నిబంధనలు, ఆన్లైన్ మస్తరు విధానంతో యాప్‌లు ఓపెన్ కావడం లేదన్నారు. కొన్నిచోట్ల సిగ్నల్ సమస్యతో కూలీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ సంవత్సరం బడ్జెట్లో రూ.30 వేల కోట్లు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కోత విధించిందన్నారు. భవిష్యత్తులో ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసే యోచనలో కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు. ఈ చట్టాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. 200 రోజులు పని కల్పించాలనీ, వేతనం రోజుకు రూ.600 ఇవ్వాలనీ, ప్రమాద బీమా అమలు చేయాలనీ, మేట్లకు గౌరవ వేతనం ఇవ్వాలనీ, పర్మినెంట్ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఒడుగు గంగాధర్ ప్రసాద్, ముళ్ళపూడి విల్సన్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసం కదలిరండి

మొవ్వ : ఉపాధి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఎపి వ్యవసాయ కార్మిక సంఘం ఈ నెల 29న తలపెట్టిన కలెక్టర్‌తో సామూహిక రాయభారం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సంఘం జిల్లా నాయకులు శీలం నారాయణరావు కార్మికులకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మొవ్వ మండలం వీరాయిలంక గ్రామంలో ఆయన పర్యటించారు. ఉపాధి కార్మికుల సమస్యలను తెలుసుకుని సమస్యల పరిష్కారం కోసం జరిగే సామూహిక రాయభారం కార్యక్రమానికి తరలిరావాలని కోరారు. అనంతరం నిడుమోలు గ్రామ సచివాలయం కార్యదర్శి సత్యనారాయణకు ఉపాధి హామీ కార్మికుల సమస్యలను తీర్చాలంటూ వినతిపత్రాన్ని అందజేశారు. ఫీల్డ్ అసిస్టెంట్లకు రూ.26 వేలు వేతనం ఇవ్వాలని వినతిపత్రాన్ని ఉపాధి హామీ మేట్లు చిన్న వెంకటేశ్వరరావు , బొల్లా చంద్రం ,బొల్లా రామకృష్ణ, మండల నాయకులు మద్దుల బసవయ్య ,ఉప్పులకు వెంకటాద్రి ,కొనకళ్ల రాంబాబు అందజేశారు. బట్ల పామర్రు గ్రామ సచివాలయంలో ఎం.రాజేష్ కి వినతి పత్రాన్ని అందజేశారు. ఉపాధి కార్మికులు, మేట్లు యు.చంటి, లలిత, భాగ్యలక్ష్మి, కే రూఫస్ ,గురవయ్యలు పాల్గొన్నారు. తదుపరి పెదసనగల్లు గ్రామ సచివాలయం కార్యదర్శి వి.భార్గవికి వినతి పత్రాన్ని ఉపాధి కార్మికులు, మేట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు మద్దుల బసవయ్య, యు.వెంకటాద్రి పాల్గొన్నారు.

పెనమలూరు : పెనమలూరు మండలం చోడవరం గ్రామంలో ఉపాధి హామీ చట్టం ద్వారా పనిచేస్తున్న కూలీలతో సిఐటియు నాయకులు మాట్లాడారు. కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 29న మచిలీపట్నంలో జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు పెనమలూరు మండల కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు కోరారు.

మచిలీపట్నం రూరల్‌లో నినాదాలు చేస్తున్న నాయకులు

ఘంటసాల మండలంలో కూలీలతో కలిసి కరపత్రాలను ప్రదర్శిస్తున్న వాకా రామచంద్రరావు

కంకిపాడు మండలంలో మాట్లాడుతున్న పంచకర్ల రంగారావు

మోపిదేవి మండలంలో మాట్లాడుతున్న బండి ఆదిశేషు

పెనమలూరులో మాట్లాడుతున్న ఉప్పాడ త్రిమూర్తులు

ఉంగుటూరులో వినతిపత్రాన్ని అందజేస్తున్న అజ్మీరు వెంకటేశ్వరరావు

పామర్రు మండలంలో మాట్లాడుతున్న వి.శివనాగరాణి

మొవ్వ మండలంలో కరపత్రాల పంపిణీలో శీలం నారాయణరావు తదితరులు

వినతిపత్రాన్ని అందజేస్తున్న పామర్రు మండల నాయకులు

మొదటి పేజీ తరువాయి

ఇఎస్ఐ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మించాలి

డాక్టర్ జ్యోతికి, ఇతర అధికారులకు వినతిపత్రాలు అందజేశారు.

విజయవాడలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మించాలి

విజయవాడలో ఇఎస్ఐ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మించాలని, ఈలోగా గుణదల ఆ

ఇఎస్ఐ అధికారికి వినతిపత్రం అందిస్తున్న ఎ.వెంకటేశ్వరరావు, ఎన్.సిహెచ్.శ్రీనివాస్, ఎ.కమల

ఆస్పత్రిని అప్‌గ్రేడ్ చేయాలని, అన్ని పని దినాల్లో అన్ని రకాల జబ్బులకు ఒపి సేవలు అందించాలని వినతిపత్రంలో కోరారు. గుండె, నరాలకు సంబంధించిన వ్యాధులకు వైద్యం అందించడానికి రిఫరల్ హాస్పటల్స్ సంఖ్యను పెంచాలని, జిల్లాలోని అన్ని పరిశ్రమలు, సంస్థల్లో పని చేస్తున్న కార్మికులందరికీ ఇఎస్ఐ పథకం అమలుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని అన్ని పట్టణ, మండల కేంద్రాల్లో డిస్పెన్సరీలు ఏర్పాటు చేయాలని, విస్తృత ప్రచారం చేసి పథకం ప్రయోజనాలపై అవగాహన కల్పించాలని, సూపర్ స్పెషాలిటీ ట్రీట్‌మెంట్‌కు రిఫర్ చేయటానికి పేషెంట్ 1 సంవత్సరం కంటిన్యూస్ సర్వీస్ కలిగి ఉండాలనే నిబంధనను ఎత్తివేయాలని, కంటి, దంత వైద్యాలకు కూడా ఇదే షరతు పెట్టటాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు. గుణదల హాస్పటల్‌లో న్యూరో, ఊపిరితిత్తులు, గుండె జబ్బులు, రేడియాలజి విభాగాలు ఏర్పాటు చేయాలని, ఎంఆర్ఐ, సిటి, ఆల్ట్రా సౌండ్ స్కానింగ్ వంటి యంత్రాలు ఏర్పాటు చేయాలని, అగ్నిప్రమాదాల్లో గాయపడిన వారికి ప్రత్యేక సదుపాయాలు ఏర్పాటు చేయాలని, గుణదల ఆస్పత్రిని, పారిశ్రామిక ప్రాంతాల్లో ఉన్న విజయవాడ ఆటోనగర్, కొండపల్లి, జగ్గయ్యపేట డిస్పెన్సరీలను కనీసం రెండు షిఫ్ట్‌లైనా పని చేయించాలని, 10 బెడ్ల చొప్పన ఏర్పాటుచేయాలని వినతిపత్రంలో విన్నవించారు. ప్రమాదకర స్థితిలో ఆస్పత్రికి వస్తే నిబంధనల పేరుతో పేషెంట్లను ఇబ్బంది పెట్టొద్దని, కార్మికుల ప్రయోజనం కోసం నిబంధనలను సరళతరం చేసి వైద్యం అందించి ప్రాణాలు కాపాడాలని, రిఫరల్ హాస్పటల్‌లో నేరుగా చేరినవారికి కూడా ఎలాంటి ఆటంకాలు లేకుండా వైద్య సౌకర్యం పొందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. హాస్పటల్, డిస్పెన్సరీల్లో ఖాళీగా ఉన్న వైద్యుల, సిబ్బంది పోస్టులు వెంటనే భర్తీ చేయాలని, ఇఎస్ఐ ఆస్పత్రులు, డిస్పెన్సరీలు అందుబాటులో లేక బయట వైద్యం పొందిన, టెస్ట్‌లు చేయించుకున్న, మందులు కొనుక్కున్న వారికి వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించాలని, వైద్యులు, సిబ్బంది పేషెంట్ల పట్ల నిర్లక్ష్యంగా, అమర్యాదగా వ్యవహరించకుండా ఆదరించి మంచి వైద్యం అందించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

కనీస సౌకర్యాలు కల్పించాలి

ఇఎస్ఐ గుణదల ఆస్పత్రి, వివిధ డిస్పెన్సరీల్లో కార్మికులకు సరైన వైద్య సదుపాయాలు అందడంలేదని, కనీస సౌకర్యాలు లేవని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఏచిన్న పరీక్ష చేయించుకోవాలన్నా గుణదల ఆస్పత్రికి వెళ్ళాల్సివస్తోందని, గుణదల ఆస్పత్రిలో వ్యాధి నిర్ధారణకు పరీక్షలు చేయించుకుని మందుల కోసం పదేపదే డిస్పెన్సరీలకు వెళ్లి రావటానికి కార్మికులు, వారి కుటుంబసభ్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. డిస్పెన్సరీల్లో కనీసం షుగర్, బిపిలకు మందులు లేవని పేర్కొన్నారు. గుణదల ఇఎస్ఐ ఆస్పత్రి స్లాబ్ పెచ్చులూడి ఎప్పుడు ఎవరి మీద పడతాయోనని రోగులు ఆందోళన చెందుతున్నారని, భవనాలు శిధిలావస్థకు చేరుకున్నాయని పేర్కొన్నారు. రాజధాని కేంద్రంలో ఉన్న ఈ హాస్పటల్‌కు పరిసర జిల్లాల నుండి నిత్యం వందలాది పేషంట్లు వస్తుంటారని, కానీ ఆస్పత్రి ఇటువంటి దుస్థితిలో ఉండడం శోచనీయమని పేర్కొన్నారు.

వామ్మో...రిజిస్ట్రేషనా..!

ఈడేపల్లి, గొడుగుపేటతోపాటు 7, 9, 11 తదితర ఏడు రెవెన్యూ వార్డులు, గుడివాడ మున్సిపాల్టీలో ఆరు వార్డులు, పెడన మున్సిపాల్టీలో 14 వార్డులు, పలు మండలాల పరిధిలోని కొన్ని గ్రామాల పరిధిలోనూ ఆస్తి విలువ 30 శాతం పెరగనుంది. పెడన మున్సిపాల్టీలో గజం రూ.10 వేలు ఉన్న వార్డులో రూ.13 వేలకు పెరగనుంది. పెడన మండలం నడుపూరు, నందమూరు, కొంకేపూడి, అరిసేపల్లి, ముంజులూరు తదితర గ్రామాల్లో ఎకరం విలువ రూ.10 లక్షల నుంచి రూ.13 లక్షలకు పెరగనుంది. ఈ పెరిగిన ఆస్తి విలువ ప్రామాణికంగానే రిజిస్ట్రేషన్ ఫీజులు చెల్లించాల్సి ఉంటుంది. క్రయ విక్రయాలకు సంబంధించి 7.5 శాతం, మార్టిగేజ్‌కు 0.6 శాతం, గిఫ్ట్ డీడ్‌కు 2.5 నుంచి 3.5 శాతం, పార్టేషన్ డీడ్‌కు 1 శాతం, సెటిల్‌మెంట్ డీడ్‌కు 2.5 శాతం చొప్పున ఫీజులు చెల్లించాలి. రూ.10 లక్షల విలువైన డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్‌కు ఈ నెలాఖరు వరకు రూ.75 వేలు ఫీజుగా చెల్లించాల్సి ఉండగా, జూన్ ఒకటో తేదీ నుంచి రూ.97 వేలు చెల్లించాల్సి వస్తుంది. పెంపు ప్రతిపాదిత ప్రాంతాల్లో ఏకంగా రూ.22,500 వరకు అదనపు ఫీజుల భారం పడుతుంది.

పన్నుల భారం

అద్దె ఆధారిత పన్ను చెల్లింపుల విధానాన్ని నగరపాలక సంస్థలు, మున్సిపాల్టీల్లో తొలగించిన రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్లుగా స్థిరాస్తి విలువ ఆధారంగా పన్నులు విధిస్తోంది. తాజాగా ఆస్తి విలువ పెంపుతో ఆయా ప్రాంతాల్లోని గృహాలు, వ్యాపార సముదాయాలపైన పన్నుల భారం పడనుంది.

యోగా డే సందర్భంగా ఉచిత శిక్షణా తరగతులు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: జూన్ 21వ తేదీ అంతర్జాతీయ యోగా డే సందర్భంగా యోగాలో ఉచిత శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నామని అమరావతి యోగా అండ్ ఏరోబిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డివీ.నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 4 తేదీ నుంచి ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం ఆవరణలోని తమ అసోసియేషన్ హాలులో ఈ శిక్షణా తరగుతులు జరుగుతాయని తెలియజేశారు. ఆసక్తి ఉన్న వారు ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం ఆవరణలోని తమ అసోసియేషన్ హాలులోగానీ, 80968 47053, 98485 89711 నెంబర్లకుగానీ సంప్రదించి పేర్లు నవెూదు చేసుకోవాల్సిందిగా నాగేశ్వరరావు కోరారు.

విజయవాడ 2వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో

O.S. No: 414 of 1990 E.P. No. 114 of 2022

తెలుగు పద్మనాభరావు (Died) వగైరాలు ... DHRs

V/s

తెలుగు రాజా కిషోర్ వగైరాలు ... JDRs

1. తెలుగు రాజా కిషోర్, తండ్రి. సూర్యనారాయణ రావు, దూరవాణి కాంపెక్స్, లబ్బీపేట, విజయవాడ-10
4. పుల్లగూర త్రివేణి, భర్త. విలియమ్ బాబు, 50-6-19/1, వోల్డు పోస్టాఫీస్ రోడ్డు, పటమట, విజయవాడ
5. తెలుగు రామలక్ష్మి, భర్త. జయన్త్, 16-9-9, పూర్ణానందంపేట, విజయవాడ.
6. తెలుగు సురేఖ, తండ్రి. (లేటు) జయన్త్.
7. తెలుగు సునీత, తండ్రి. (లేటు) జయన్త్.
8. తెలుగు ప్రభుసూర్య, తండ్రి. (లేటు) జయన్త్. R/o.16-9-9, పూర్ణానందంపేట, విజయవాడ-3.

పై నెంబరు EP లోని JDRs: 1, 4 to 8 లకు U/OR 21 R 22 CPC క్రింద నోటీసు నిమిత్తం ది.13-6-2023వ తేదికి వాయిదా వేసినారు. సదరు JDRs కు ఏమైనా ఆక్షేపణలు ఉన్నచో పై వాయిదా రోజు పై కోర్టులో ఉదయం గం.10.30ని.లకు హాజరై తెలుపు కోవలెను. లేనిచో పరోక్షమందు తీర్మానించబడును.

/// కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము ///

పి. శేషుమోహన్
అడ్వకేటు, విజయవాడ

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT VIJAYAWADA

E.P. No.162/2019 IN O.S. No. 1301/2016

Between:

Shaik Raziya, W/o Shaik Sherali ... Petitioner/D.Hr.

AND

1.Nuthi Rama Rao
2.Shaik Ayub ..... Respondents/J.Drs.

J.Dr.No.1&2

1) Nuthi Rama Rao, S/o Bapaiah, Hindu, aged about 66 years, Retired Employee, R/o. Door No.20-4/1-3, Sita Rama Colony, Subba Raju Nagar, New Rajarajeswaripeta, Vijayawada.

2) Shaik Ayub, S/o. Not Known, Muslim, aged about 36 years. Scrap Business, R/o. Door No.20-4/1-3, Sita Rama Colony, Subba Raju Nagar, New Rajarajeswaripeta, Vijayawada.

పై నెంబర్ ఇ.పి.ని జె.డి.ఆర్స్ 1, 2 లపై కోర్టువారు డిక్రీ ఇచ్చియున్నారు. అందుపై ఇ.పి.లో జె.డి.ఆర్. 1, 2 లకు ఆర్డరు-21, రూలు-22 సి.పి.సి. ప్రకారం ది.28.06.2023 నకు శ్రీ కోర్టువారు వాయిదాగా వేసియున్నారు. కావున ఆరోజు ఉదయం 10.30 గం.లకు జె.డి.ఆర్. నెం.1, 2 లు స్వయముగా గాని, అడ్వకేటు ద్వారా గాని పైన సూచించిన కోర్టు వారి ఎదుట ఉదయము గం.10.30 ని.లకు హాజరయి తమకు గల ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల సదరు ఇ.పి. మీ పరోక్షమందు తీర్మానించెదరని యిందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము)

వాయిదా:ది.28.06.2023

షేక్ అల్లాబక్షు
పిటిషనర్ల తరపు న్యాయవాది.
1వ టౌన్, విజయవాడ-520001.

మహారాజశ్రీ విజయవాడ 2వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు వారి దివ్యసముఖము నందు

I.A. No.449/22 in I.P. No.61/2022

బిట్వీన్:

వేములకొండ దుర్గాప్రసాద్ ..... వాది

మరియు

గుండ వెంకటేశ్వరరావు మరి ఒకరు ... ప్రతివాదులు

టు,

గుండ వెంకటేశ్వరరావు, తండ్రి. వెంకట నరసింహ, డోర్ నెం.15-72, మైన్‌రోడ్, కొండపల్లి, ఇబ్రహీం పట్నం మండలం, (ఎన్‌టిఆర్), కొండపల్లి పోస్ట్.

పై నెంబరు దావా నందు శ్రీ కోర్టు వారి అందు వాది మీ పై దావా షెడ్యూలు ఆస్తిని గురించి creditor insolvency petition నిమిత్తం దాఖలు చేసి శ్రీ కోర్టు వారి నుండి ఎన్ని పర్యాయములు మీకు సమన్లు పంపినన్నూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు మీరు ది.22-06-2023వ తేదీ ఉదయం గం.10.30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోవలసినది అని లేనియెడల మీ పరోక్షము నందు తీర్మానించబడునునని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

/// కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము ///

వాయిదా తేది: 22-06-2023

సంపర దుర్గా శ్రీనివాసరావు
వాది తరపున న్యాయవాది
సెల్: 9848018456

మహారాజశ్రీ విజయవాడ 3వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు వారి దివ్యసముఖము నందు

E.P. No.126/2020

బిట్వీన్:

కర్నాటి నాగరాజు ..... డిహెచ్‌ఆర్

మరియు

సింగంపల్లి నాగరాజు ... జెడిఆర్

టు,

సింగంపల్లి నాగరాజు, తండ్రి. అప్పలస్వామి, డోర్ నెం.6-2-31, తాడి కొండయ్య స్ట్రీట్, చిట్టినగర్, విజయవాడ, కృష్ణాజిల్లా (ఎన్‌టిఆర్), విజయవాడ పోస్ట్

పై నెంబరు దావా నందు శ్రీ కోర్టు వారి అందు వాది మీ పై దావా శాలరీ అటాచ్‌మెంట్ నిమిత్తం దాఖలు చేసి శ్రీ కోర్టు వారి నుండి ఎన్ని పర్యాయములు మీకు సమన్లు పంపిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు మీరు ది.14-06-2023 తేదీ ఉదయం గం.10.30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గానీ, లేదా వకీలు ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోవలసినది అని లేనియెడల మీ పరోక్షమున తీర్మానింపబడునని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

/// కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము ///

వాయిదా తేది: 14-06-2023

సంపర దుర్గా శ్రీనివాసరావు
వాది తరపున న్యాయవాది
సెల్: 9848018456

పాస్‌పోర్టు పోయినది

ముక్కాల అశోకరెడ్డి S/o పుల్లారెడ్డి మద్దులపర్వ గ్రామం, రెడ్డిగూడెం మండలం, ఎన్‌టిఆర్ జిల్లా. 10-1-2023న విస్సన్నపేట జిరాక్స్ షాపునకు ఉదయం 11 గం.లకు పాస్‌పోర్టు మరియు ఇతర కాగితాలను తీసుకొని జిరాక్స్ నిమిత్తం వెళ్ళగా అక్కడ నా పాస్‌పోర్టు కనపడలేదు. నా పాస్‌పోర్టు నెం. B0224881ఎవరికైనా దొరికిన యెడల ఈ సెల్ నెం. 9493616461 కు ఫోన్ చేయగలరు.

IN THE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGE, AT VIJAYAWADA

O.S.NO. 40/2023

Between:

Kancharla Vara Lakshmi ... Plaintiff

And

1. Potluri Vijaya Lakshmi,
2. Kamineni Nalini
3. Potluri Venkata Sai Nikshipta

.. ..Defendants

To,

Potluri Venkata Sai Nikshipta, D/o Late Venkateswara Rao, W/o Dinesh, 2nd Floor, Sri Sai sadan, Opp. to Sai Bhavan, Palabazar Lane, Prasadam padu, Vijayawada - 521108.

పైన తెలిపిన వాది మీపై పార్టీషన్ దావా వెయ్యగా, దావాలో మీకు దావా సమన్లు నిమిత్తం ది. 15-6-2023 తేదీకి వాయిదా వేసి వున్నారు. కావునపై తెలిపిన తేదీన ఉదయం 10-30 గం.లకు మీరుస్వయంగా గానీ, లేక ప్లీడరుగారి ద్వారా గానీ పై కోర్టువారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమందు దావా తీర్మానం జరుగునని తెలుసుకోగలరు.

(శ్రీకోర్టువారి అనుమతితో)

వాయిదాతేది: 15-6-2023

విజయవాడ.

ది.12-5-2023

డి.బాలకృష్ణయ్య,
సిహెచ్.శ్రీనివాసరావు,
వాది తరపు న్యాయవాదులు,
విజయవాడ.
సెల్ : 9700521516.

THE HON'BLE SPECIAL OFFICER, A.P. (A.A) TENANCY TRIBUNAL CUM THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT GUDIVADA, KRISHNA DISTRICT.

I.A. NO. 395/2017
IN
I.A. NO. 588/2016
IN
A.T.C. NO. 5/2016

Between:

Sunkara Sita Mahalakshmi ... Petitioner

And

Borra Koteswara Rao & Others ... Respondents

1) Borra Sambasiva Rao, S/o late Kotaiah, R/o Nagabhushanapuram, Polukonda Panchayat, Nandivada Mandal, Krishna District, ... **Respondent No.3.**

2) Borra Vijaya Shankar @ Sankar Rao, R/o Sambasiva Rao, R/o Nagabhushanapuram, Polukonda Panchayat, Nandivada Mandal, Krishna District, ... **Respondent No.4.**

3) Borra Srinivasa Rao, S/o Narasimha Rao, R/o Nagabhushanapuram, Polukonda Panchayat, Nandivada Mandal, Krishna District, ... **Respondent No.5.**

4) S.Benerjee R/o Nagabhushanapuram, Polukonda Panchayat, Nandivada Mandal, Krishna District, ... **Respondent No.7.**

5) V.Vijaya Lakshmi D/o chalapathi Rao, R/o Nagabhushanapuram, Polukonda Panchayat, Nandivada Mandal, Krishna District, ... **Respondent No.8.**

6) B.Ram Prasad, S/o Koteswara Rao, R/o Nagabhushanapuram, Polukonda Panchayat, Nandivada Mandal, Krishna District, ... **Respondent No.9.**

7) S.Susmitha R/o Nagabhushanapuram, Polukonda Panchayat, Nandivada Mandal, Krishna District, ... **Respondent No.10.**

The Petitioner has filed petition in the above matter. The above mentioned Respondents Nos.3 to 5 and 7 to 10, have to appear before the Hon'ble Special Officer. A.P. (A.A.) Tenancy Tribunal cum the Principal Junior Civil Judge at Gudivada, Krishna Districton 13-6-2023 at 10.30 AM either in person or through an Advocate and file your objections. If they fail to do so, the matter will be decided exparte.

Dt. 25-5-2023
Gudivada

Jonnalagadda Balakrishna Sastry
Advocate for Petitioner,
Gudivada, Cel : 7893050666

ఒరిజినల్ సర్టిఫికెట్లు పోయినవి

చుండూరి. కిషోర్ కుమార్ తండ్రి రఘురామయ్య. పైదూరిపాడు గ్రామం, విజయవాడ రూరల్, కృష్ణాజిల్లా, ఆంధ్ర ప్రదేశ్ కు చెందిన చుండూరి. కిషోర్ కుమార్ ఓపెన్ పదవ తరగతి మార్కుల మెమో అనగా మార్కుల లిస్టు 16. 07. 20 22వ తేదీన విజయవాడ బస్టాండ్ లో పోయినవి. పదవ తరగతి ఒరిజినల్ మార్క్ లిస్ట్ దొరికిన వారు ఈ క్రింది తెలిపిన ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి ఫోన్ చేసి ఇవ్వగలరని కోరుచున్నాము. లేదా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్లోనైనా ఇవ్వగలరు.

మా అడ్రస్

చుండూరి. కిషోర్ కుమార్ తండ్రి రఘురామయ్య
పైదూరిపాడు గ్రామం, విజయవాడ రూరల్, కృష్ణాజిల్లా.
సెల్ నంబర్ : 97043 65548, 9959376155

IN THE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGE, AT VIJAYAWADA

I.P. NO. 108/2022

Between:

Kartharapu Venkata Rao ... Petitioner

And

Bitra Srinivasa Rao & Others .... Respondents

R4 : Adapa Srinivasa Rao, S/o Subba Rao, R/o D.No. 10-3-15/3, Near Bus Stand, Eluru, West Godavari Dist- 534001.

R6 : Kaja Venkateswara Rao, S/o Parameswara Rao, D.No. 18-5-19/60, Near Venkateswara Theatre, Visakha patnam - 500020

పై నెంబరు ఐ.పి.ను రెస్పాండెంట్లుపై పిటీషనర్ దాఖలు చేసుకొని వున్నారు. సదరు ఐ.పి.లో 4, 6 రెస్పాండెంట్స్‌కు ఎన్నిసార్లు సమన్లు పంపిననూ తీసుకొనని కారణంగా కోర్టువారు ఈ పబ్లికేషన్‌ను ఆర్డరు చేయుచూ ది. 14-6-2023వ తేదీన ఉదయం 10-30 గం.లకు 4, 6 రెస్పాండెంట్లు స్వయంగా గానీ, అడ్వకేటుగారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకొనవలెను.

విజయవాడ.
24-5-2023

కొటారి శ్రీనివాసరావు,
పిటీషనరు తరపున అడ్వకేటు,
పటమట, విజయవాడ-10.

IN THE COURT OF PRINCIPAL SENIOR CIVIL JUDGE, AT VIJAYAWADA

S.O.P. NO. 11/2023

Between :

1) pedarla Sunanda, W/o P.Venkata Ramaiah, Aged about 57 years, Hindu, Occ :House Wife, R/o 32-16-5/2, Pedarlavari street, Near Ravichettu Centre, Moghal Rajapuram, Vijayawada - 520 010.

2. Pedarla Venkata Ratnam, S/o. P.Venkata Ramaiah, Aged about 30 years, HIndu, R/o 32-16-5/2, Pedarlavari street, Near Ravichettu Centre, Moghal Rajapuram, Vijayawada - 520 010.

3) Pedarla Seetha Mahalakshmi, D/o P. Venkata Ramaiah, Aged about 29 years, Occ : House Wife, R/o 32-16-5/2, Pedarla vari street, Near Ravichettu Centre, Moghal Rajapuram, Vijayawada - 520 010.

.... Petitioners

And

Nil .... Respondents

Husband of 1st Petitioner and Father of 2nd and 3rd Petitioners by name P.Venkata Ramaiah S/o Nagabhushanam died intenate on 20-9-2011 leaving the above petitioners as his class-1 legal heirs. During his lifetime he purchased shares inthe company which is mentioned in the schedule. for which the above petitioners are only entitled. Therefore they have filed above petition before the hon'ble court for the issurance of succession certificate to them. The Hon'ble court was pleased to order general notice to the public call for any objections from the public and posted the matter on 26-6-2023. if any of the public is having any objection for the above they have to attend before the HOn'ble court on 26-6-2023 by 10.30 AM by themselves or through their advocates.otherwise, the court would treat that there are no objection for issuance of succession certificat to the petitioners and issued the same in their favour

Schedule

List Nos. :172519031 to 172524030
ISIN Description : Natco Pharma Limited
Qnty : 5000
Market Rate : 585.00
Value : Rs. 29,25,000-00
Total Velue : Rs. 29,25,000-00
Vijayawada
Dt.25-5-2023

N.Srinivas,
Advocate
D.No. 33-18-16, Suryaraopet,
Vijayawada-2.
Cell No. 98492 53811.

పలుచోట్ల వాలంటీర్లకు సత్కారం

ప్రజాశక్తి-మోపిదేవి

పేదల సంక్షేమానికి రాష్ట్రప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు అన్నారు. మోపిదేవి మండలం కొక్కిలిగడ్డ గ్రామ సచివాలయం పరిధిలోని బండికోళ్లలంకలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆయన శనివారంనాడు పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ఏవైనా సమస్యలను తెలుసుకొని తక్షణమే అధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషిచేశారు. గడిచిన నాలుగేళ్లలో ప్రజలకు వైసిపి ప్రభుత్వం అందించిన సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. ఈ సందర్భంగా రమేష్‌బాబు మాట్లాడుతూ సిఎం వైఎస్ జగన్ నవరత్న పథకాల ద్వారా అన్ని తరగతుల ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వైసీపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న సింహాద్రి

ఘంటసాల మండలంలో వాలంటీర్లకు సత్కారం

గ్రామ వాలంటీర్ల సేవలు అభినందనీయం

ఘంటసాల : ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులుగా గ్రామ వాలంటీర్లు పనిచేస్తున్నారని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు తెలిపారు. శుక్రవారం ఘంటసాల గ్రామంలోని శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి వారి కళ్యాణ మండపంలో గ్రామ వాలంటీర్లకు వందనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే రమేష్ బాబు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడంలో గ్రామ వాలంటీర్లు చేస్తున్న సేవలు అనిర్వచనీయమన్నారు. అనంతరం మండల వ్యాప్తంగా సేవా వజ్ర ఇద్దరు, సేవా రత్న ఐదుగురు, సేవా మిత్ర గా ఎంపికైన 217 మందిని దుస్సాలువాతో ఘనంగా సత్కరించి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వేమూరి రజిని కుమారి, జెడ్పిటిసి సభ్యులు తుమ్మల మురళీకష్ణ, ఘంటసాల మార్కెట్ కమిటీ చైర్మన్ వేమూరి వెంకట్రావు, వైస్ ఎంపీపీ కుంపటి నాగేంద్రబాబు, మండల సచివాలయ కన్వీనర్ వేమూరి ప్రవీణ్, సర్పంచులు రాచూరి ప్రసాద్ బాబు, గుత్తికొండ రామారావు, గూడపాటి వెంకటేశ్వరరావు, కొణతం విజయ లక్ష్మి, ఎంపీటీసి కొల్లూరి విజయ, ఘంటసాల, కొడాలి, లంకపల్లి, కొత్తపల్లి పిఎసిఎస్ చైర్ పర్సన్లు వేమూరి రత్న శేఖర్, పరుచూరి రామకష్ణ, గల్లా గిరీష్, తాతినేని వెంకట కష్ణారావు, మండల పరిషత్ అభివద్ధి అధికారి కే.వెంకట సుబ్బారావు, తహసిల్దార్ బి.రామానాయక్, ఎస్సై కే.శ్రీనివాస్, వైసిపి నాయకులు పడమటి వీరకుమార్, పంచాయతీ కార్యదర్శులు, పలు గ్రామాల నుంచి వచ్చిన వైసీపీ శ్రేణులు, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు. **ఉంగుటూరు :** ఉంగుటూరు మండలంలోని మానికొండలో 35 మందికి వాలంటీర్లకు శనివారంనాడు ఘన సత్కారం జరిగింది. ఎంపిపి సరోజినీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా ప్రజల ఇంటి ముంగిటకు పథకాలను అందజేస్తూ, అవినీతి లేని స్వచ్ఛపాలనకు తార్కాణాలుగా వాలంటీర్లు నిలుస్తున్నారన్నారు. ఎంపిడిఒ జి.ఎస్ వి శేషగిరిరావు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా, రాష్ట్రంలోనే ఉన్న గొప్ప వ్యవస్థ 'గ్రామ, వార్డు వాలంటీర్ వ్యవస్థ' అని వివరించారు. క్షేత్రస్థాయిలో వాలంటీర్లు అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఇఒ పిఆర్ అండ్ ఆర్‌డి ఎం.అమీర్ బాష మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా ప్రజలకు అందించడంలో వాలంటీర్ల పాత్ర చాలా కీలకమైనదన్నారు. వాలంటీర్లు తమకు కేటాయించిన విధులు సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. అనంతరం వాలంటీర్లకు సర్టిఫికెట్లు, శాలువాలు, బ్యాడ్జిలు, మెడల్స్‌తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎన్.స్వర్ణ లత, వీరంకి కుసుమ, ఇందుపల్లి ముత్తయ్య, జి.రత్న కిషోర్, గోగినేని వెంకటేశ్వరరావు, సూరిరెడ్డి మణిమ్మ, తోట శ్రీను, వీరంకి శివకృష్ణ, పెదపూడి కృష్ణప్రసాద్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ప్రజలు పాల్గొనారు.

జగనన్న కాలనీలో మౌలిక వసతులు కల్పించాలి

చినగొన్నూరు సర్పంచ్ కోటప్రోలు నాగు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

నూతనంగా ఏర్పాటుచేసిన జగనన్న కాలనీకి మౌలిక సదుపాయాలు కల్పించాలని చినగొన్నూరు సర్పంచ్ కోటప్రోలు నాగు కోరారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ కొడాలి సురేష్ అధ్యక్షతన శుక్రవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో జరిగింది. ఈ సందర్భంగా వివిధ గ్రామాల్లో జగనన్న కాలనీలో విద్యుత్, డ్రైనేజ్, త్రాగునీరు ,రోడ్లు నిర్మాణాలు జరగకపోవడంతో గృహ నిర్మాణాలు పూర్తి చేసుకున్నా గృహప్రవేశాలు జరగట్లేదని సర్పంచ్ నాగు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో వివిధ సమస్యలపై ఎంపిటీసీ సభ్యులు, సర్పంచులు వివరించగా వాటిని పరిష్కరించే విధంగా పనిచేస్తామని ఆయా శాఖల అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దారపు శ్రీనివాస్, ఈవోపీఆర్డి దిలీప్ కుమార్, మండల తాసిల్దార్ అబ్దుల్ రెహమాన్ మస్తాన్, ఎంఈఓ సుబ్రహ్మణ్యం, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు, గ్రామ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

రేపు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-గన్నవరం

విద్యుత్ లైన్లు మరమ్మతు నిమిత్తం గన్నవరం సెక్షన్ గన్నవరం సబ్ స్టేషన్ పరిధిలో 11 కెవి రాయ్ నగర్ ఫీడర్ పరిధిలో శనివారం ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపేస్తున్నామని ఎపి సి పి డి సి ఎల్ గుణదల కార్యనిర్వాహక ఇంజనీర్ పి.హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. దళితవాడ, ఉపాధ్యాయ నగర్, చర్చి, రీచ్, రాయ్ నగర్, రామ్ నగర్, బిఎస్ఎన్ఎల్, ఎమ్మార్వో కార్యాలయం, గాంధీ బొమ్మ సెంటర్, బుద్ధవరంరోడ్డు, గౌడ్ పేట, ప్రభుత్వాసుపత్రి, వీనస్ బజార్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపేస్తామని పేర్కొన్నారు.

31న ప్రతిష్టాపన మహోత్సవం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

మచిలీపట్నం మండలం ఎన్ గొల్లపాలెం గ్రామంలోని శ్రీ భగవాన్ శ్రీకృష్ణ, సరస్వతీమాత దేవాలయాల శిలావిగ్రహ, ధ్వజస్తంభాల ప్రతిష్టాపన మహోత్సవం ఈనెల 31న ఉదయం 8.16 గంటలకు త్రిదండి రామానుజ చినజీయర్ స్వామిజీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ప్రతిష్టాపన అనంతరం అన్నదానం, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని జడ్డు వెంకట గణపేశ్వరరావు, జడ్డు సాంబశివరావు, దోక్కు సుబ్బారావు, డొక్కు వీవి అంకినీడు, జడ్డు గోగులు పేర్కొన్నారు

200 గ్రామాల్లో సమగ్ర భూ సర్వే : కమిషనర్

ప్రజాశక్తి-పెడన

రాష్ట్రవ్యాప్తంగా 200 గ్రామాల్లో భూ హక్కు..భూ రక్ష పథకంలో భాగంగా సమగ్ర సర్వేకు చర్యలు తీసుకుంటున్నామని స్వామిత్వ స్పెషల్ కమిషనర్ డాక్టర్ సిరి వెల్లడించారు. పెడన మండలంలోని పెనుమల్లి సచివాలయాన్ని శుక్రవారం ఆమె సందర్శించారు. గ్రామ సర్పంచ్ గరికపాటి రామానాయుడు కమిషనర్ బృందానికి ఘన స్వాగతం పలికారు. పెనుమల్లి సచివాలయాన్ని సందర్శించిన డాక్టర్ సిరికి తొలుత జిల్లా పంచాయతీ అధికారి నాగేశ్వరరావు నాయక్ అధికారులను పరిచయం చేశారు. భూ హక్కు...భూ రక్ష సమగ్ర సర్వేకు సంబంధించి మండలంలోని కుమ్మరి గుంట, నేలకొండపల్లి గ్రామాలను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి అమలు పరుస్తున్నామన్నారు. సర్వే వివరాలను పూర్తిస్థాయిలో తెలుసుకునేందుకు ఈనెలాఖరుకు కేంద్ర బృందం పెనుమల్లి సచివాలయాన్ని సందర్శించనుందన్నారు. ఇందులో భాగంగా ఆమె రోడ్డు మ్యాప్ క్లియర్ చేసేందుకుగాను ముందస్తుగా సచివాలయాన్ని సందర్శించి సంబంధిత పంచాయతీరాజ్, రెవెన్యూ శాఖల అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా సచివాలయంలో రామానాయుడు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ సిరి మాట్లాడారు. స్వామిత్వ కు సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకొనే ఎందుకే తాము ఇక్కడకు వచ్చినట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 200 గ్రామాల్లో ఈ విధానాన్ని అమలు పరుస్తున్నట్లు తెలిపారు. స్వామిత్వ సర్వేకు సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకుని ప్రభుత్వానికి నివేదిక సమర్పించేందుకే తాము ఇక్కడకు వచ్చినట్లు చెప్పారు. అన్ని రకాల ప్రభుత్వ, ప్రయివేటు భూములకు ఈ సర్వే ఫలితాలు వర్తిస్తాయన్నారు. బ్యాంకుల ద్వారా రుణాలు పొందేందుకు కూడా ఈ సమగ్ర సర్వే ఉపయోగపడుతుందని తెలిపారు. కృష్ణాజిల్లాలో 40 గ్రామాలను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసినట్లు జిల్లా పంచాయతీ అధికారి నాగేశ్వరరావు నాయక్ వివరించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి సర్పంచి వెంకటేశ్వరరావు, డిఎల్‌పిఒ జ్యోతిర్మయి, పంచాయతీ కార్యదర్శి అహ్మద్, వీఆర్వో ప్రసాద్, గోవిందరాజులు, పంచాయతీ రాజ్, రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

నాయీ బ్రాహ్మణులకు న్యాయం చేయాలి

కలెక్టరేట్ (కృష్ణా) : రాష్ట్రంలోని నాయీబ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి సారించి పరిష్కరించాలని రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డికి టిడిపి జాతీయ క్రమశిక్షణా సంఘం సభ్యులు గుంటుపల్లి నాగేశ్వరరావు కోరారు. మచిలీపట్నంలోని టిడిపి పార్లమెంట్ నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాయీ బ్రాహ్మణులను నమ్మించి నట్టేట ముంచిన ఘనుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి విమర్శించారు. తరతరాలుగా నాయీబ్రాహ్మణులు చేతి వృత్తులను నమ్ముకుని జీవనం సాగిస్తుంటే నేడు జగన్మోహన్ రెడ్డి బహుళ జాతి కంపెనీలతో కుమ్మక్కై రాష్ట్రంలో వాటికి రెడ్ కార్పెట్ వేస్తున్నారన్నారు. దాలిపర్తి ప్రసాద్, జిల్లా నాయీబ్రాహ్మణ సాధికారిత కమిటీ కన్వీనర్ ఆముదలపల్లి గోపాలకృష్ణ, పావులూరి రాంప్రసాద్, వణుకూరి రాఘవ, వణుకూరి విక్రమ్, కోడూరు నాగరాజు, కొమ్మలపాటి పాండురంగారావు, కొండూరి మురళి తదితరులు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ

చల్లపల్లి : వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేలా స్థానిక బందరు రోడ్డులో శ్రీరామా క్లాత్ షోరూమ్ వద్ద పసుపులేటి రోశయ్య, ఈ.రమేష్ ల పర్యవేక్షణలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం కొనసాగుతోంది. మత్తి రాంబాబు కుమారుడు హర్ష సహకారంతో శుక్రవారం మజ్జిగ పంపిణీ జరిగింది. చల్లపల్లి వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, చల్లపల్లి ఉప సర్పంచ్ ముమ్మనేని నాని, వార్డు సభ్యుడు అంబటి భువనేశ్వరరావు, వేముల హరికృష్ణ, యన్నం చంద్రయ్య పాల్గొన్నారు.

'జీవన నైపుణ్యాలు'పై శిక్షణ

ప్రజాశక్తి-పెదపారుపూడి

వేసవి శిక్షణా తరగతుల్లో భాగంగా పెదపారుపూడి శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు 'జీవననైపుణ్యాలు'పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ వేసవి శిక్షణా తరగతులను కష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ తిప్పరమిల్లి జమలపూర్ణమ్మ ఆకస్మికంగా సందర్శించారు. శుక్రవారం పెదపారుపూడిశాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణా తరగతుల నిర్వహణ పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. విద్యార్థుల సాధనా నైపుణ్యాలను పరీక్షించి బహుమతులు అందజేశారు. ఈ

కార్యక్రమానికి పెదపారుపూడి గ్రామ సర్పంచ్ చప్పిడి సమీర, చప్పిడి కిషోర్, దుర్గాప్రసాద్, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు దంతనాల భాస్కరరావు, గ్రామ పెద్దలు హాజరయ్యారు. ఈ సందర్భంగా టి.జమలపూర్ణమ్మ మాట్లాడుతూ ఉమ్మడి కృష్ణాజిల్లా పరిధిలోని అన్ని శాఖా గ్రంథాలయాల్లో పిల్లలకు వేసవి శిక్షణా తరగతులు ఎంతగానో బాగా ఉపయోగపడుతున్నాయన్నారు. విద్యార్థులు ఉపయోగించుకుని,విద్యా సంవత్సరంలో నైపుణ్యం సాధించాలని, బాల్యం నుంచే గ్రంథాలయ సందర్శన అలవాటు చేసుకుంటే జీవితంలో ఎదురయ్యే ఎన్నో సమస్యల్ని సునాయాసంగా పరిష్కరించుకోవచ్చునని వివరించారు. పెదపారుపూడి గ్రంథాలయ అభివృద్ధికి తోడ్పాడాలని గ్రామ పంచాయతీ సర్పంచ్‌ని కోరారు. పంచాయతీ సహకారంతోపాటుగా జిల్లా గ్రంథాలయ సంస్థ సహాయ సహకారాలు కూడా ఉంటాయన్నారు. గ్రంథాలయాల అభివృద్ధి పట్ల ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందించాలని వినతి

ప్రజాశక్తి-ఉయ్యూరు

కేంద్ర ప్రభుత్వం సురక్షిత భీమా పథకం ద్వారా జొన్న సాంబశివరావు కుటుంబానికి రూ.2 లక్షలు ఆర్థిక సహాయం చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బి.రాజేష్ కోరారు. ఉయ్యూరు మండలం ముదునూరు గ్రామానికి చెందిన జొన్న సాంబశివరావు ఉపాధి పని చేస్తున్న సమయంలో గుండెపోటుతో ఇటీవల మృతిచెందిన విషయం తెలిసిందే. సాంబశివరావు కుటుంబానికి ఆర్థిక సహాయం చేయాలని ఉపాధి హామీ పథకం ఉయ్యూరు ఏపీవోకు వినతిపత్రాన్ని నాయకులు అందజేశారు. సాంబశివరావు కుటుంబానికి సెంటు భూమి కూడా లేదనీ, కుటుంబ యజమాని చనిపోవటంతో భార్య, ఇద్దరు కుమారులు అనాథలు అయ్యారన్నారు. ఈ సందర్భంగా ఏపీవో మాట్లాడుతూ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి బి.కీర్తి, సాంబశివరావు కుమారుడు కాంతారావు, ఆయన బంధుమిత్రులు పాల్గొన్నారు.

భూ దురాక్రమణ యత్నం కేసులో నిందితుడికి జైలు

ప్రజాశక్తి-గన్నవరం : తనకు భూమి లేకుండా ఉందని తప్పుడు దస్తావేజులు సృష్టించి వేరొకరి పొలాన్ని కబ్జా చేయడానికి ప్రయత్నించిన కేసులో నిందితుడు తిరివీధి ప్రభుదాసుకు రెండున్నర సంవత్సరాలు జైలు శిక్ష, రూ.10వేలు జరిమానా విధిస్తూ గన్నవరం కోర్టు న్యాయమూర్తి బి.శిరీష శుక్రవారం తీర్పు చెప్పారు. దీనికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. గన్నవరం శ్రీనగర్ కాలనీకి చెందిన వీకేఆర్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ స్వర్ణకుమారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు తన కుమారుడు, మేనకోడలు కు చెందిన స్థలం ఆర్‌ఎస్ నం.400/4లో మండవ వెంకటేశ్వరరావు, తిరి వీధి ప్రభుదాసులు ఇద్దరూ కలిసి ప్రభుదాసుకు స్వేస్రం స్కూల్ ఏరియాలో 0.04 సెంట్ల భూమి ఉన్నట్లుగా తప్పుడు దస్తావేజులు చూపించి తమ స్థలాన్ని ఆక్రమించడానికి ప్రయత్నించారని స్వర్ణకుమారి తన రిపోర్టులో పేర్కొన్నారు. మండవ వెంకటేశ్వరరావు నకిలీ దస్తావేజులను ఆంధ్రా బ్యాంకులో కుదువబెట్టి రూ.25 లక్షలు రుణంగా తీసుకున్నట్లుగా బయటపడింది. ఈ విషయాన్ని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. స్వర్ణకుమారి ఫిర్యాదు ఆధారంగా మండవ వెంకటేశ్వరరావు, తిరిగి ప్రభుదాసులపై పోలీసులు పలు సెక్షన్ల కింద కేసు నమోదుచేశారు. ఈ కేసులో మొదటి ముద్దాయి మండవ వెంకటేశ్వరరావు మరణించడంతో, రెండో ముద్దాయిగా ఉన్న ప్రభుదాస్ పై నేరం రుజువు కావడంతో జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. ఫిర్యాదుదారుల తరపున పిపి ప్రసన్న రెడ్డి వాదించారు.

28న ఎన్‌టిఆర్ శత జయంతి వేడుకలు

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: డాక్టర్ నందమూరి తారకరామారావు శత జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 28వ తేదీన మొగల్‌రాజపురంలోని సిద్ధార్థ ఆడిటోరియంలో ఎన్‌టిఆర్ శత జయంతి ఉత్సవం నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ నిర్వాహకులు తూమాటి ప్రేమనాథ్, కోనేరు బసవేశ్వరరావు, గుత్తికొండ శ్రీరామ్ తెలిపారు. నగరంలోని ఆర్‌టిసి కాలనీలో ఉత్సవ కమిటీ సన్నాహక సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 28వ తేదీ ఆదివారం సాయంత్రం మొగల్‌రాజపురంలోని సిద్ధార్థ ఆడిటోరియంలో వేడుకలను నిర్వహిస్తున్నామన్నారు. సాయంత్రం నాలుగు గంటలకు ఉచిత వైద్యశిబిరం, ఐదు గంటలకు ఎన్‌టిఆర్ చిత్రాల్లోని పాటలతో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు, ఆరు గంటలకు సభా కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్‌తో అనుబంధం ఉన్నవారిని పలువురిని ఘనంగా సత్కరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్, మాజీ హోంమంత్రి వసంత నాగేశ్వరరావు, మాజీ మంత్రులు ఎర్నేని సీతాదేవి, వడ్డే శోభనాద్రీశ్వరరావు పాల్గొంటారన్నారు. ఈ సమావేశంలో ఎపి ఫిల్మ్ ఛాంబర్ మాజీ అధ్యక్షులు విశ్వనాథ్, ఉత్సవ కమిటీ కోశాధికారి వేమూరి వెంకట్రావు పాల్గొన్నారు.

దేవాలయ భూములకు కౌలు వేలం

ప్రజాశక్తి-వీరులపాడు: జుజ్జూరు గ్రామంలోని శ్రీ గుంటి వీరాంజనేయ స్వామి దేవాలయానికి, లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానానికి, శ్రీ సోమేశ్వర స్వామి వారి దేవస్థానానికి, మల్లేశ్వరస్వామి దేవస్థానానికి సంబంధించి భూముల కౌలు

వేలంపాట శుక్రవారం నిర్వహించారు. శ్రీ గుంటి వీరాంజనేయ స్వామి దేవాలయానికి చెందిన సర్వే నెంబరు 234లో 28 ఎకరాలకు రూ.4.15 లక్షల ఆదాయం సమకూరింది. లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానానికి జుద్దూరు గ్రామ రెవెన్యూ పరిధిలోని 28 ఎకరాలకు రూ.2.94 లక్షలు ఆదాయం లభించింది. శ్రీ సోమేశ్వర స్వామి వారి దేవస్థానం 14 ఎకరాలకు రూ. 2.01 లక్షలు, మల్లేశ్వరస్వామి దేవస్థానానికి 4.50 ఎకరాలకు రూ.70 వేలు ఆదాయం లభించింది. దేవాదాయ నిధులు దుర్వినియోగానికి పాల్పడిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని గ్రామానికి చెందిన రైతులు డిమాండ్ చేశారు. నిధుల దుర్వినియోగంపై గ్రామానికి చెందిన నాయకులతో సబ్ కమిటీ ఏర్పాటు చేసి విచారణ చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పసుపులేటి సాయిబాబు, పూల రాంబాబు, టిడిపి నాయకులు కాపు రాంబాబు, కొమ్మూరి సతీష్‌కుమార్, సిపిఎం నాయకులు లాల్ అహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

జగన్ వ్యాఖ్యలు హాస్యాస్పదం : ఉమా

ప్రజాశక్తి-మైలవరం: అమరావతి మహిళా సంఘాలు, ప్రజా సంఘాలు రైతులపై అనేక కేసులు పెట్టి ఈ రోజు అమరావతి గురించి సిఎం జగన్ మాట్లాడడం హాఆస్యాస్పదంగా వుందని మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. శుక్రవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్నిరకాలుగా సర్వనాశనం చేసి, అభివృద్ధి నిరోధకుడిగా జగన్ నిలుస్తారన్నారు. టిడిపి ప్రభుత్వంలో నిర్మించిన టిడ్కోఇల్లు పేదలకు ఇస్తే అద్దె డబ్బులు మిగిలేవన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఈ ప్రభుత్వాన్ని సాగనంపడం ఖాయమని అందుకు ప్రజలు సిద్ధంగా వున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శోభన్‌బాబు, మల్లెల రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

అమరావతి అభివృద్ధి ఊసెత్తని సిఎం

చేసినా ఈ సభకు గుంటూరు, ఎన్‌టిఆర్ జిల్లాలకు చెందిన 50,793 మంది ఇళ్లపట్టాదారులల్లో ఎక్కువ మందిని తరలించారు. పలువురు లబ్ధిదారులతో పాటు వారి కుటుంబ సభ్యులు కూడా తరలివచ్చారు. రాజధానిలోని వెంకటపాలెం వద్ద ఏర్పాటు చేసిన పట్టాల పంపిణీ సభా ప్రాంగణం పరిసరాలన్నీ జనంతో నిండిపోయాయి. ఉదయం 8.30 గంటలకే రెండు జిల్లాలకు చెందిన ప్రజలందరినీ ఆర్‌టిసి, విద్యా సంస్థల బస్సులో తరలించారు. సిఎం జగన్ సభా ప్రాంగణంకు 10.30 గంటల సమయంలో వచ్చే సరికి ప్రాంగణం మొత్తం కిక్కిరిసిపోయింది. పరిసర రహదారుల్లో ప్రధానంగా సీడ్ యాక్సిస్ రోడ్డులో భారీ జనసందోహం కన్పించింది. సభా ప్రాంగణం నిండిపోవడంతో చాలా మంది సిఎం రాక ముందే బయటకు వచ్చి తిరుగుముఖం పట్టారు.కొంతమంది బస్సులోనే కూర్చొండిపోయారు. వాలంటీర్లు,సచివాలయాల ఉద్యోగులు కూడా ప్రజలను సమీకరించడంలో కీలక భూమిక పోషించారు. సభకు రాకపోతే ఇళ్లపట్టాలు ఇవ్వబోమని చెప్పారని తీరా ఇక్కడికి వస్తే మీకు ఇప్పుడు కాదు మీ సచివాలయాల వద్ద ఇస్తారని వాలంటీర్లు చెప్పారని ఎన్‌టిఆర్ జిల్లాకు చెందిన పలువురు మహిళలు వాపోయారు. ఇందుకోసం తమను ఇంతదూరం తీసుకురావడం దేనికని వారు చెప్పారు. ఎండతీవ్రతకు మహిళలు ఇబ్బంది పడ్డారు. బస్సులు నిలుపుదల చేసిన ప్రదేశం నుంచి సభా ప్రాంగణం వద్దకు చాలా దూరంఉంది. అంతేగాక సభ ముగిసిన తరువాత మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో తిరుగు ప్రయాణంలో ఎండ తాకిడికి పలువురు మహిళలు డీలాపడ్డారు. వృద్ధులు,వికలాంగులు కూడా పెద్దసంఖ్యలో వచ్చారు. ఈసందర్భంగా ఎటువంటి అపశృతులు లేకుండా సభ ముగియడంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు.

నల్లబెలూన్లతో రైతుల నిరసన

తమ వ్యతిరేకతను తెలిపారు. రాజధాని ద్రోహులు గో బ్యాక్ పేరుతో ప్లకార్డులు ప్రదర్శించారు. మందడంగ్రామంలో సిఎంకు వ్యతిరేకంగా నేలపైకూర్చుని నిరసన తెలిపారు. టెక్నాలజీ సిటీ రాజధానిలో ఎంపిక చేసినస్థలాన్ని ఇళ్ల స్థలాలకు కేటాయించడం సబబుకాదని రైతులు నిరసన వ్యక్తం చేశారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం ఇళ్లస్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తుళ్లూరు, వెలగపూడి, మందడం, కృష్ణాయపాలెం తదితర ప్రాంతాల్లోజరిగిన దీక్షా శిబిరాలో

సభకు హాజరైన జనం

వారునిరసన తెలిపారు.అనంతవరంలో నల్లజెండాలు,నల్లబెలూన్లతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విలువలేని చెల్లని పట్టాలు పేదలకు ఇస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రభుత్వ మాటలు నమ్మి మోసపోవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సిఎం సభకు బస్సుల్లో వెళ్తున్న ప్రజలకు నల్లజెండాలు,నల్లబెలూన్లు చూపుతూ రైతులు నినాదాలు చేశారు. కొందరునల్ల దుస్తులు ధరించి కళ్లకు నల్లరిబ్బన్లు కట్టుకునినిరసన తెలిపారు. ఇళ్ల,దుకాణాల వద్ద నల్లబెల్లూన్లు ఎగురవేయడం కన్పించింది. ప్రధాని మోడీ శంకుస్థాపన చేసిన ఉద్దండరాయునిపాలెంలో శిలాఫలకం వద్ద నల్లజెండాలతో నిరసన తెలిపారు. మందడంలో ఉరితాళ్లతో నిరసన తెలిపారు.

చారిత్రాత్మక ఘట్టం : కలెక్టర్ డిల్లీరావు

అనంతరం కలెక్టర్ డిల్లీరావు మీడియాతో మాట్లాడుతూ ఆర్ 5 జోన్ పరిధిలోని 14 లేఅవుట్లలో ఎన్‌టిఆర్ జిల్లాకు చెందిన 27,031 మంది మహిళల పేరున పట్టాలు మంజూరైనట్లు తెలిపారు. వీరిలో బిసిలు 14,710 మంది, ఎస్‌సిలు 2,334 మంది, ఎస్‌టిలు 409 మంది, ఇతరులు 9,558 మంది ఉన్నారని తెలిపారు. పేదలకు మంజూరు చేసిన లేఅవుట్ల వద్దకు వారం రోజుల్లో లబ్ధిదారులను తీసుకెళ్లి ఆ ప్రాంతంలోనే జియో ట్యాగింగ్ చేసి పట్టాలను అందజేసి లబ్ధిదారుల నుండి ఆప్షన్ తీసుకుంటామని తెలిపారు. పట్టాల పంపిణీకి విచ్చేసిన పేద మహిళల ముఖాల్లో సంతోషం వెల్లివిరిసిందన్నారు. జిల్లాకు చెందిన 27 వేల మంది మహిళలకు ఒకే రోజు సొంత ఇంటి కలను నెరవేర్చిన సిఎం జగన్ వారి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని కలెక్టర్ డిల్లీరావు అన్నారు.

అపశృతి

జరిగిన రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలయ్యాయి. అమరావతి ప్రాంతం నుండి బస్సులో తిరిగి వస్తుండగా మధ్యాహ్నం 2 గంటల సమయంలో విజయవాడ రామవరప్పాడు రింగ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలయ్యాయి. ఆర్‌టిసి బస్సు రామవరప్పాడు రింగు మీదుగా గుణదల మొదటి ఫ్లైవోవర్ దాటిన తర్వాత యూటర్న్ తీసుకుంటుండగా, వెనుక నుండి వచ్చిన లోడ్ లారీ ఢీకొట్టింది. దీంతో గుణదల గాంధీజీ కాలనీ లెనిన్ నగర్‌కు చెందిన పలువురికి గాయాలయ్యాయి. వీరిలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ మేరకు గుణదల ఒకటో డివిజన్ వాలంటీరు మీనా కుమారి గుణదల పోలీసుస్టేషన్లో ఫిర్యాదు చేశారు. క్షతగాత్రులను పోలీసులు, స్థానికులు విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. గుణదల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మందడం శిబిరంలో నల్లదుస్తులు ధరించి నిరసన తెలుపుతున్న రైతులు

న్యూఆర్‌ఆర్ పేట ఆర్‌యుబిని అందుబాట్లోకి తేవాలి : టిపిఎ

మాట్లాడుతున్న ఆంజనేయులు

ప్రజాశక్తి-విజయవాడ: సింగ్‌నగర్ ఫ్లై ఓవర్ పక్కన ఉన్న రైల్ అండర్ బ్రిడ్జి (ఆర్‌యుబి) వద్ద పనులు పూర్తయ్యేవరకు న్యూరాజరాజేశ్వరీపేట వద్ద ఉన్న ఆర్‌యుబిని ట్రాఫిక్‌కు అనువుగా అందుబాటులోకి తీసుకురావాలని ట్యాక్స్ పేయర్స్ అసోసియేషన్ కార్యదర్శి ఎంవి ఆంజనేయులు రైల్వే , మున్సిపల్ అధికారులను కోరారు. స్థానిక రెడ్ సర్కిల్ బెల్లపు శోభనాద్రి గ్రంథాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మూడవ రైలు మార్గం వేయటం కోసం ఫ్లై ఓవర్ ప్రక్కన ఉన్న ఆర్‌యుబిని మూసి వేశారని, దీని వల్ల ట్రాఫిక్‌కు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. న్యూ రాజ రాజేశ్వరీ పేటవద్ద ఉన్న ఆర్.యు.బి గోతులతో నిండి వాహనాలు వెళ్లటం కష్టంగా మారిందన్నారు. రైల్వే ట్రాక్‌కు ఉత్తరం వైపున ఉన్న లక్షన్నర మంది ప్రజలు, ఈ ప్రాంతంవైపు రాకపోకలు సాగించే వేలాది వాహనదారులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షులు వి సాంబిరెడ్డి, నాయకులు రామరాజు తదితరులు పాల్గొన్నారు.

28న సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష

29 పరీక్షా కేంద్రాలు, 12,359 మంది అభ్యర్థులు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: ఈ నెల 28శ్రీ యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని పరీక్షల పరిశీలకులు యం.వి శేషగిరిబాబు కోరారు. ఈ పరీక్షల ఏర్పాట్లపై శుక్రవారం నగరంలోని కలెక్టరేట్లో ఆయా కేంద్రాల ఛీఫ్ సూపరింటెండెంట్లు, లైజనింగ్ ఆఫీసర్లు, సహాయ లైజనింగ్ ఆఫీసర్లు, వెన్యూ సూపర్‌వైజర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శేషగిరిబాబు మాట్లాడుతూ యుపిఎస్‌సి ప్రిలిమినరీ పరీక్షకు 12,359 మంది అభ్యర్థులు హాజరు కానున్నారన్నారు. ఉదయం 9.30 నుంచి 11:30 గంటల వరకు పేపర్-1 పరీక్షను, మధ్యాహ్నం 2:30 గంటల నుండి 4:30 గంటల వరకు పేపర్-2 పరీక్ష జరుగుతాయని తెలిపారు. ఈ పరీక్షలకు నగరంలో 29 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసి 1,174 మంది ఇన్విజిలేటర్లను నియమించినట్లు తెలిపారు. పటమట కెబిసి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పరీక్షలు రాసే 55 మంది విభిన్నప్రతిభావంతుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్షల నిర్వహణకు 29 మంది వెన్యూ సూపర్‌వైజర్లతో పాటు 29 మంది లైజన్ ఆఫీసర్లు, 85 మంది అసిస్టెంట్ సూపర్‌వైజర్లను నియమించినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు మాట్లాడుతూ అన్ని పరీక్ష కేంద్రాలలో జామర్లను, కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈసమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. పి సంపత్ కుమార్, డిఆర్‌వో కె. మోహన్‌కుమార్, ఆర్‌డివోలు వైవి ప్రసన్నలక్ష్మి, ఆర్ రవీంద్రరావు పాల్గొన్నారు.

రోడ్డు పనులు పరిశీలన

ప్రజాశక్తి-వన్‌టౌన్ : 51, 53 డివిజన్ల పరిధిలోని గణపతిరావు రోడ్ నిర్మాణ పనులను 53వ డివిజన్ కార్పొరేటర్ మహదేవ్ అప్పాజీ, 51వ డివిజన్ కార్పొరేటర్ మరుపిళ్ళ రాజేష్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరగా రోడ్డు నిర్మాణ పనులు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.

నృత్య కళాకారులకు ప్రశంసా పత్రాలు

ప్రజాశక్తి-కంచికచర్ల: భారతదేశ సాంస్కృతిక కళావైభవానికి కూచిపూడి నృత్యం ప్రముఖమైందని అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ కె రామ్మోహన్‌రావు అన్నారు. విజయవాడ వేదికగా శుక్రవారం నాట్యాంజలి కూచిపూడి నత్యాలయ వారి 12వ వార్షికోత్సవ సంబరాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో కూచిపూడి నృత్యంలో అశేష ప్రతిభ కనబరిచిన చిన్నారులకు ప్రశంస పత్రాలు, జ్ఞాపికలు అందచేశారు. అమ్రిత సాయి కళాశాల అకాడమిక్ డైరెక్టర్ పరిటాల చిరంజీవి పుత్రిక పరిటాల సాయి సంహిత మాగులూరి త్రినాధాచారి శిష్యరికంలో నత్యాభ్యాసం చేసూ నృత్య కళా హంసిక బిరుదును కైవసం చేసుకోవటం పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకె...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.